ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	ఏజెంటుద్వారా రూ.పై.	పోష్టుద్వారా రూ.పై.
మూడు నెలలకు	13-00	13-65
ఆరు నెలలకు	26-00	27-30
సంవత్సరానికి	52-00	54-60

HYDERABAD EDITION
★
హైదరాబాదు
మంగళవారం
30-12-1980

THE ANDHRA PATRIKA
(Regd. No. H/HD 231)
Licenced to Post
Without Prepayment.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు
ఎడిషన్
సంపుటం : 67
సంచిక : 266
పుటలు : 6
వెల: 35 పైసలు

ESTD 1921 PS తారపాలిన్స్
బ్రాండ్ 100% గ్యారంటీ వాటర్‌ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు
మీకు కావలసిన సైజులలో లభించును
పెనుపోతుల సూర్యనారాయణరావు & సన్స్
ఫోన్ నెం 135 సామర్లకోట తూ॥గో॥జిల్లా

ప్రశాంతంగా అస్సాం బంద్

గౌహతి, డిసెంబరు 29:

అస్సాంలో 34 గంటల బంద్ ప్రారంభం కావడంతో రాష్ట్రంలో జనజీవితం స్తంభించి పోయింది. ఈ ఉదయం 6 గంటల నుంచి ఈ బంద్ ప్రారంభించవలసిందిగా అఖిల అస్సాం విద్యార్థి యూనియన్, అఖిల అస్సాం గణ సంగ్రామ పరిషత్ పిలుపు నిచ్చాయి.

ప్రజలపై పోలీసుల అత్యాచారాలు, పత్రికలపై విధించిన సెన్సార్‌షిప్‌కు [illegible] సగా ఈ బంద్ పాటింపబడుతోంది.

బజార్లు, దుకాణాలు, అన్నీ ఇవాళ మూతపడ్డాయి. రోడ్ల మీద వాహనాలేవీ నడవడం లేదు. రైళ్లు, సీమర్ సర్వీసులు రద్దయినాయి. మామూలుగా 9 ఫ్లయిట్లు నడిపే ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఒకే ఫ్లయిట్ నడిపింది.

అవసర సేవలు, గౌహతి దిగ్బాయ్ నూనె శుద్ధి కర్మాగారాలలో ఉత్పత్తి కార్యకలాపాలు, టీ తోటలు, జాతీయ రక్షణ అకాడమీ పరీక్షలను ఈ బంద్ నుంచి మినహాయించారు.

బాంకులు, ఎల్. ఐ. సి., తపాలా కార్యాలయాలు మూతపడ్డాయి. జిల్లా కార్యాలయాలలో ఉద్యోగుల హాజరు అంత చెప్పుకోదగిందిగా లేదు అని ఇక్కడి కందిన వార్తలు తెలుపుతున్నాయి. ఉదయం 11 గంటల వరకూ దిస్పూర్ సెక్రటేరియట్‌లో సుమారు 500 మంది మాత్రమే ఉద్యోగులు ఆఫీసులకు హాజరయ్యారు.

రైల్వే ప్రధాన కార్యాలయానికి 50 శాతం ఉద్యోగులు హాజరైనట్లు రైల్వే ప్రతినిధి ఒకరు తెల్పారు. పని చేయడానికి ఇష్టపడే ఉద్యోగులకు రక్షణ కల్పిస్తామన్నారు.

అందరికీ ఉద్యోగాలు: త్వరలో పథకం అమలు

హైదరాబాదు, డిసెంబరు 29:

రాష్ట్రంలో త్వరలో ప్రభుత్వం తప్పని సరి ఉద్యోగ పథకాన్ని చేపట్టనున్నదనీ, దానివల్ల అర్హత గల యువకు లందరికీ ఉద్యోగావకాశాలు లభిస్తాయని పంచాయతీరాజ్య మంత్రి శ్రీ బాగారెడ్డి తెలియజేశారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం సమితి ప్రథమ బ్లాకు సలహా కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం తెలిపారు.

ఈ పథకం క్రింద తాము నివసిస్తున్న ఐదు కిలోమీటర్ల లోపునే ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తారనీ, ఉద్యోగం దొరకని వారికి ప్రతిరోజు కిలో, బియ్యం, ఒక రూపాయి మహారాష్ట్రలోవలె ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

తాము బొంబాయి వెళ్ళి ఈ పథకాన్ని పరిశీలించి సమాచారాన్ని సేకరించనున్నట్లు ఆయన తెలిపారు.

త్రాగే నీటిని గురించి ప్రస్తావిస్తూ, 62 వేల గ్రామాలలో తొమ్మిది వేల గ్రామాలు తీవ్ర నీటి ఎద్దడికి లోనై ఉన్నాయనీ, మార్చిలోగా ప్రభుత్వం ఆయా గ్రామాలలో మంచినీటి సౌకర్యానికై 20 కోట్ల రూపాయల వ్యయంతో మంచినీటి బావులు, గొట్టపు బావులు ఇతర విధాల నీటి కొరత తీర్చడానికి కృషి చేయనున్నదనీ రాష్ట్రంలో గ్రామా లన్నిటికి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి 450 కోట్ల రూపాయలు అవసరమని ఆయన తెలిపారు.

గత సంవత్సరం నెదర్లాండ్స్ నుండి 11.5 కోట్ల రూపాయలను తీసుకున్నట్లు ఈ సంవత్సరం ప్రపంచబ్యాంకు నుండి 80 కోట్ల రూపాయలు కాక నెదర్లాండ్స్ నుండి మరో 15 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని నీటి కొరత తీర్చడానికి ఉపయోగించనున్నట్లు ఆయన తెలిపారు.

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో వలె రంగారెడ్డి జిల్లాలో కూడా నీటిపారుదల విభాగం టాంకులను నిర్మించాలని శ్రీ రెడ్డి సలహా ఇచ్చారు.

తమిళనాడు నుండి 12 రిగ్గులను తెప్పించారనీ, మరి కొన్నింటికై మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని ఆయన అన్నారు.

రాష్ట్రంలో 62 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా భూమిని సేకరించినట్లు దీనికి ప్రజలు ఎంతో తోడ్పడినట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో క్షామ నివారణకు 50 లక్షల రూపాయలను కేటాయించినట్లు, నీటి సరఫరాకై 48.5 లక్షల రూపాయలు, పశుగ్రాసానికి 1.5 లక్షలు వెచ్చించినట్లు జిల్లా కలెక్టరు టి. నాగరత్నం తెలియజేశారు.

ట్రక్కు ప్రమాదం 14మంది మృతి

బొంబాయి, డిసెంబరు 29:

వేగంగా పోతున్న ఒక ట్రక్కు చెట్టుకు ఢీకొనగా 14 మంది మరణించారు. ఈ ప్రమాదం ఆదివారం రాత్రి అహ్మద్‌నగర్ జిల్లాలో శివగాం సమీపాన జరిగినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయం వెల్లడించింది.

ఎనిమిది మంది అక్కడికక్కడ మరణించారని, ఆరుగురు ఆసుపత్రిలో చనిపోయారని పోలీసులు తెలిపారు.

మరో 17 మంది శివగాం ఆసుపత్రిలో తీవ్రమైన గాయాలతో వున్నారు.

ఈ ట్రక్కులో ప్రమాదం జరిగినప్పుడు 33 మంది వున్నారు. డ్రైవరు, క్లీనరు పరారీలో వున్నట్లు పోలీసులు తెలియజేశారు.

సోషలిజం పద ప్రయోగంపై బి. జె. పి. సభలో అభ్యంతరం

సమతానగర్, డిసెంబరు 29:

భారతీయ జనతాపార్టీ ఆర్థిక విధాన ప్రకటనపై జరిగిన చర్చలో పాల్గొన్న కొందరు సోషలిజం అనే పదాన్ని తొలగించాలని కోరారు. ప్రతినిధుల సభలో ఈ తీర్మానంపై చర్చ సోమవారం అసంపూర్తిగా జరిగింది.

తీర్మానంపై ఆరుగురు మాట్లాడారు. వారిలో ఇద్దరు ఆ పదం వాడటం గురించి అభ్యంతరాన్ని తెలిపారు. వారిలో ఒకరు 'గాంధేయ సామ్యవాదం' [సోషలిజం] అనే పదానికి బదులు గాంధేయ రామరాజ్యం అన్న పదాన్ని ఉపయోగిస్తే బాగుంటుందన్నారు. ఈ సూచన చేసిన సభ్యుడు ఒరిస్సాకు చెందిన శ్రీ పశుపతి విశ్వకర్మ.

గాంధీజీ ఎన్నడూ సామ్యవాదాన్ని గురించి చెప్పలేదని ఆయన రామరాజ్యమే [illegible] వారని శ్రీ విశ్వకర్మ అన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ గోవిందసింగ్ సామ్యవాదం అనే పదం చాలా భ్రష్టు పట్టిపోయిందన్నారు.

ఇంతకుముందు శ్రీమతి విజయ రాజే సింధియా ఈ సామ్యవాదం అనే పదం ప్రయోగం పట్ల కార్యవర్గ సమావేశంలో అభ్యంతరం తెలుపుతూ ఒక పత్రాన్ని పంచి పెట్టిన విషయం తెలిసినదే. ఆమె ఆతరువాత తమ అభ్యంతరాన్ని ఉపసంహరించుకున్నారు.

రాజకీయ తీర్మానాన్ని ప్రతినిధుల సభలో చర్చకు రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ భైరాన్‌సింగ్ షెఖావత్ ప్రతిపాదించారు. దీనిని పశ్చిమబెంగాల్ శాసనసభ్యుడు శ్రీ విష్ణుకాంత్ శాస్త్రి బలపరచారు.

శ్రీ షెకావత్ భారతీయ జనతాపార్టీ పేదల పార్టీగా రూపొందాలని సూచించారు. పార్టీ ఈ పని చేయగలిగితే దేశంలోని లక్షలాది పేదలు కష్టసుఖాలలో బి. జె. పి.కి బాసటగా నిలబడతారని, ఏ పార్టీ సాధించదగినది ఇంతకన్నా లేదని ఆయన అన్నారు.

అస్సాం దినం

సమతానగర్ డిసెంబర్ 29

అస్సాం ఆందోళనకు మద్దతు ప్రదర్శించేందుకుగాను అస్సాం దినాన్ని పరిగణించడానికి భారతీయ జనతాపార్టీ నిర్ణయించింది.

పార్టీ కార్యవర్గం సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారు.

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న అస్సాం దినం వివరాలను తర్వాత ప్రకటించనున్నట్లు సమావేశం తెలిపింది.

రాజకీయ పరిస్థితి పై చర్చకు సమాధానమిస్తూ శ్రీ సికందర్‌భక్త్ ఈ విషయం తెల్పారు.

ఇదివరకు 1981 సంవత్సరాన్ని రైతు సంవత్సరంగా పరిగణించాలన్న ప్రతిపాదన రాగా దీనిపై కార్యవర్గం పరిశీలిస్తుందని ఆయన తెలిపారు. (హి.స.)

జనవరి 1 నుండి బస్సుపాస్ రేట్ల హెచ్చింపు

హైదరాబాదు, డిసెంబరు 29:

నగరంలోను, శివార్లలోను శలవు లోపల్లోను బస్సు ప్రయాణాలకు ఇచ్చే పాసుల రేట్లను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ జనవరి 1 నుండి పెంచుతోంది. సిటీ, టవున్ సర్వీసులకు సంబంధించిన జనరల్ బస్ టిక్కెట్ ఖరీదు రూ. 42 నుండి రూ. 50కి పెరుగుతుంది. సిటీ, టవున్, సబర్బన్ సర్వీసులకు పనికి వచ్చే టిక్కెట్ల ఖరీదు రూ. 50 నుండి రూ. 60కి పెరుగుతుంది.

హాలిడే టిక్కెట్లు జనవరి 1 నుండి పెద్దవారికి రూ. 3, చిన్నపిల్లలకు రూ. 1.50 అవుతాయి. ప్రస్తుతం వీటి ఖరీదు రూ.2.50 రూ. 1.25గా వున్నది.

పూంచ్, డిసెంబరు 29:

పాకిస్తాన్ గూఢచారిగా చెప్పబడుతున్న షహనాన్‌షా అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి నాలుగు ఆటోమేటిక్ రివాల్వర్లు, 25 కార్ట్రిడ్జ్‌లు, ఒక విదేశీ ట్రాన్సిస్టర్, ఒక స్క్రూడ్రైవరు స్వాధీనం చేసుకున్నారు.

రాజకీయ తీర్మానం ఆమోదం

సమతానగర్, డిసెంబరు 29:

అస్సాం ప్రజలు న్యాయమైన కారణంపై జరుపుతున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ మద్దతు ప్రకటించింది.

విదేశీయుల సమస్యపై అస్సాం ప్రజల సంతృప్తి మేరకు సంప్రతింపుల ద్వారా పరిష్కరించాలని పార్టీ సర్వసభ్య సమావేశం ఆమోదించిన రాజకీయ తీర్మానం కోరింది.

ఈ తీర్మానంపై దాదాపు ఐదు గంటల సేపు చర్చ జరిగిన మీదట సమావేశం దీనిని ఆమోదించింది.

ప్రభుత్వం అస్సాం పరిస్థితిని ఎదుర్కోవడంలో వ్యవహరించిన తీరు సమస్య పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించేలా చేసిందని, ఈ తీర్మానం పేర్కొన్నది. ప్రభుత్వం మతశక్తులను, 'సంఘ విద్రోహులను బలపరచడం ద్వారా ఉద్యమం గురించి అపోహలు సృష్టించిందని, ఆ తరువాత ప్రజల మద్దతు లేని ఫిరాయింపుదారుల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని ఈ తీర్మానం ఆరోపించింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ సికిందర్ భక్త్ మొత్తం ప్రతిపాదింపబడిన 210 సవరణలలో నాలుగింటిని ఆమోదించారు. ఆతరువాత సభ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. వోటింగ్ వయసుని 18 సంవత్సరాలకు తగ్గించాలంటూ ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ విజయ్‌జాలీ ప్రతిపాదించిన సవరణ ఆమోదింపబడిన వాటిలో ఒకటి.

అల్పసంఖ్యాకుల హక్కులను పరిరక్షించాలంటూ రాజస్థాన్ మాజీమంత్రి శ్రీ మహబూబ్ అలీ చేసిన సూచనను శ్రీ భక్త్ తిరస్కరించారు. అల్పసంఖ్యాకులు రెండవ తరగతి పౌరులు కారని, వారికి కూడా సమాన హక్కులున్నాయని, అందువల్ల అల్పసంఖ్యాకులు, అధికసంఖ్యాకులు అనే పదాల వినియోగాన్నిమానాలని శ్రీ భక్త్ సూచించారు.

ఉర్దూతో సహా అన్ని భాషల అభివృద్ధి జరగాలని ఈ తీర్మానం కోరుతుంది. బీహారు ప్రభుత్వం ఉర్దూ విషయంలో చూపిన ప్రత్యేక అభిమానం కేవలం రాజకీయపు ఎత్తుగడ మాత్రమేనని శ్రీ భక్త్ అన్నారు. బి. జె. పి. ఉర్దూ భాషకి వ్యతిరేకి కాదని ఆయన స్పష్టం చేశారు.

మిగిలిన సవరణలను శ్రీ భక్త్ వివరణలు ఇచ్చిన మీదట వాటి ప్రతిపాదకులు ఉపసంహరించుకున్నారు.

ఐ. బి. ఆఫీసర్ల బర్తరఫ్: సుప్రీంకోర్ట్‌లో సవాల్‌కు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 29:

ఇంటెలిజన్స్ బ్యూరో సీనియర్ అధికారులు ముగ్గుర్ని బర్తరఫ్ చేయడాన్ని సుప్రీంకోర్టులో సవాలు చేయదలచుకున్నట్లు ఇంటెలిజన్ బ్యూరో సిబ్బంది సంఘం అధ్యక్షులు శ్రీ బి. బి. రావల్ చెప్పారు.

శ్రీ రావల్‌ను, సంఘం ప్రధాన కార్యదర్శులు శ్రీ వి. జోసెఫ్, ఏ. కె. కపూర్‌లను డిసెంబరు 24న బర్తరఫ్ చేసిన విషయం తెలిసినదే.

కొంతమంది సీనియర్ అధికారుల అవినీతిని బయట పెట్టడం, ప్రధాని రాజకీయ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. ఫోతేదార్ ఇంటెలిజన్స్ బ్యూరో డైరెక్టర్ శ్రీ టి. వి. రాజేశ్వర్‌లకు బాధ కలిగించడం మాత్రమే తాము చేసిన తప్పిదాలని, అందుకే బర్తరఫ్ అయ్యామని శ్రీ రావల్ చెప్పారు.

ప్రముఖ న్యాయశాస్త్ర నిపుణుడు శ్రీ నానీ ఏ పాల్కీవాలా తమకు సహాయం చేయడానికి హామీ ఇచ్చారని శ్రీ రావల్ తెలిపారు.

జులైలో తమ రిట్ పిటీషన్‌ను సుప్రీం కోర్టు పరిశీలనకు తీసుకుంటూ క్రమశిక్షణ చర్య తీసుకోవద్దని ఆదేశించిందని, ఈ చర్య ఆ ఆదేశానికి విరుద్ధమని, కోర్టు ధిక్కారం అవుతుందని శ్రీ రావల్ చెప్పారు.

దేశమంతటా జనవరి ఒకటవ తేదీన ఇంటెలిజన్స్ బ్యూరో సిబ్బంది తమ ఇబ్బందులను చెప్పుకోడానికి సమావేశాలు నిర్వహిస్తారని, ఆరోజు విద్రోహ వ్యతిరేక దినంగా పాటిస్తారని శ్రీ రావల్ తెలిపారు.

బ్యూరో సిబ్బందికి జాతీయ భద్రతా సర్వీసు ఏర్పాటు చెయ్యాలని, అప్పుడు సంఘం ఏర్పాటు చేసుకోడానికి గల హక్కును సిబ్బంది వదులుకుంటారని ఆయన చెప్పారు.

కొందరు సీనియర్ అధికారులు ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, జాతీయ భద్రతను వారు తమ గుప్పెట్లో పెట్టుకున్నారని శ్రీ రావల్ ఆరోపించారు.

సిబ్బంది సంఘం వీరి తప్పిదాలను బహిర్గతం చేయడం మొదలు పెట్టేసరికి వారు ప్రభుత్వాన్ని తప్పు త్రోవ పట్టించడం, సిబ్బందిని కక్ష సాధింపునకు గురి చేయడం ఆరంభించారని ఆయన చెప్పారు.

బ్యూరోలో కాడర్ రూల్స్ గానీ, ప్రమోషన్ విధానం గానీ లేవని, ట్రాన్స్‌ఫర్లకు కూడా ఒక పద్ధతి లేదని ఆయన అన్నారు. సీనియర్ అధికారులు 'రహస్య నిధులను' వాహనాలను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ అధికారుల గురించి తమ సంఘం కేంద్ర నిఘా సంఘానికి ఫిర్యాదులు చేసిందని తెలిపారు.

ఇది ఇలా వుండగా ఈ ముగ్గురు ఉద్యోగులను దేశభద్రతకు భంగం కలిగే విధంగా ప్రవర్తించిన కారణంగా 311 [2] [సి] అధికరణం క్రింద బర్తరఫ్ చేసినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీ రావల్ ఆరోపించినట్లుగా ఐ. పి. ఎస్. అధికారు లెవరూ తమ ఆర్డర్లీలను బ్యూరోలో ప్రవేశ పెట్టలేదని నిజానికి కానిస్టేబుల్‌గానో, ఆర్డర్లీగానో ప్రవేశించిన గెజెటెడ్ ఆఫీసర్ ఒక్కరు కూడా లేదని ఈ ప్రతినిధి తెలిపారు.

కొందరు ఐ. పి. ఎస్. అధికారులు తమ ఆర్డర్లీలను బ్యూరోలోకి తెచ్చారని, తరువాత వారిని పోలీసు డి. ఎస్. పి. రాంకుతో సమాన హోదాకి ప్రమోట్ చేశారని శ్రీరావల్ ఆరోపించారు.

బందీల విడుదలకు చిల్లిగవ్వ ఇవ్వను: రీగన్ స్పష్టీకరణ

లాస్‌ఏంజల్స్, డిసెంబరు 29:

52 మంది అమెరికన్లను బందిఖానాలో వుంచిన ఇరానియన్లను అనాగరికులుగా అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికైన రొనాల్డ్ రీగన్ అభివర్ణించారు. బందీల విడుదలకు ఒక్కపైసా ఇచ్చేది లేదని స్పష్టం చేశారు.

ఆదివారం ప్రార్థనల అనంతరం విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ రీగన్ పై విధంగా చెప్పారు. అనాగరికులు ఎత్తుకుపోయిన వారిని విడిపించుకోడానికి డబ్బు చెల్లించవలసిన అవసరం వున్నట్లు తాను భావించడంలేదని శ్రీ రీగన్ చెప్పారు.

ఇది ఇలా వుండగా 52 మంది బందీలను విడిచి పెట్టిన తరువాత అంతర్జాతీయ రాజీ ప్రయత్నాలకు కట్టుబడి సమస్యను పరిష్కరించుకోడానికి అంగీకరించే పక్షంలో అమెరికా కోర్టులలో వేసిన దావాలన్నిటినీ ఉపసంహరించుకోగలమని అమెరికా ఇరాన్‌కు స్పష్టం చేసింది.

పెళ్ళివారి పేరుతో నగలూ నగదూ దొంగతనం

హైదరాబాదు, డిసెంబరు 29:

పెళ్ళి వారమంటూ వచ్చి 50 వేల రూపాయల విలువ చేసే నగలు నట్టా తస్కరించుకుపోయిన సంఘటన ఇటీవల అనంతపురం జిల్లా గుత్తిలో జరిగింది.

అక్కడి కన్యకాపరమేశ్వరీ దేవాలయ సత్రంలోకి పెళ్ళివారి తాలూకు అని చెప్పుకుని కొందరు ప్రవేశించారు.

ఆ సత్రంలో రాయచూరుకి చెందిన డా. రామకృష్ణశెట్టి అనే ఆయన, బంధువులు దిగారు. పెళ్ళి తాంబూలాలు పుచ్చుకునే ఉత్సవం చూడటానికి ఆ ఆసామి, ఆయన కుటుంబ సభ్యులు మేడ దిగి దేవాలయానికి వెళ్ళేసరికి దొంగలు తాళాలు తెరిచి గదిలో ప్రవేశించారు. సూట్‌కేసులను ఇనప చువ్వలతో తెరిచారు. 40 తులాల బంగారు నగలు, [illegible] రిస్టువాచి, 1200 రూపాయలు, [illegible] పుచ్చుకుని ఉడాయించారు. వీటి విలువ మొత్తం 50 వేల రూపాయలు.

రైతుల సమస్యలపై ప్రతిపక్షాలతో ముఖ్యమంత్రి చర్చ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు 29:

రైతుల సమస్యలపై ప్రతిపక్ష నాయకులతో జనవరి ఒకటిన చర్చలు జరపనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. 1978 ఎన్నికలలో కాంగ్రెస్ [ఐ] టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ [ఐ] సభ్యుల సంఘం సోమవారం సాయంత్రం ఇక్కడ తనకు చేసిన సన్మానానికి సమాధానం చెబుతూ ఆయన ఈ విధంగా అన్నారు.

ప్రతిపక్ష నాయకులు కొన్ని సమస్యలు ఈరోజు తనకు చెప్పారని తక్కిన వివరాలు చర్చించవలసి వుందని చెప్పారు. ప్రతిపక్షాలతో సమరసంగా వుండాలనేదే తమ ఉద్దేశ్యమని, తగాదా పెట్టుకోదలచుకోలేదని అన్నారు.

రైతులకు కరెంటు రేట్లలో రాయితీలు ఇవ్వాలనుకుంటున్నాం. ఇరిగేషన్ పథకాలు ఎక్కువగా నిర్మించ తలపెట్టాం. పంటల బీమా పథకం ప్రవేశ పెడతాం. ఉపాధి గ్యారంటీ పథకం అమలు పరిశీలించడానికి పంచాయతీరాజ్యమంత్రి శ్రీ బాగారెడ్డి మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. ఆ మాదిరి పథకం ఇక్కడ కూడా అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

రైతులకు ఎన్. జి. వో. లతో సమానంగా సౌకర్యాలు కల్పించాలి. ఉద్యోగుల మాదిరి రైతులు చనిపోయినా ఐదు వేలో, పది వేలో గ్రాంటు ఇవ్వాలి దీని కోసం వారి నుంచి నెలకు ఇలా పది రూపాయలు వసూలు చేయాలనుకుంటున్నాం. ఈ పథకం వివరాలు తయారు చేస్తామని ఆయన చెప్పారు. వ్యవసాయ కూలీలకు కూడా కూలి గ్యారంటీ చేయాలని పింఛను ఇవ్వాలని చనిపోయిన కూలీలకు గ్రాంటు ఇవ్వాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఎన్. జి. వో.ల జీత భత్యాలకు ఏటా రూ. 500 కోట్లు ఖర్చు చేస్తున్నప్పుడు, ఈ పథకాలకు రూ. 100 కోట్లైనా వెనుకాడేదిలేదని ఆయన చెప్పారు.

ప్రతిపక్షాల వారు ధర్నాలు చేస్తామంటున్నారు. ధర్నాల తర్వాత రాళ్ళు, రప్పలు రువ్వడం మామూలే. ఇది వారలవాటు. వారలా చేయకుండా చూడడం మా అలవాటు. ప్రభుత్వ ఆస్తిని, పోలీసులను మేం రక్షించుకోవాలి గదా?' అని ఆయన అన్నారు. ప్రదర్శనలు చేస్తామంటున్నారు. ప్రదర్శనల తర్వాత రాళ్ళు విసరడం, హింసాత్మక చర్యలకు దిగుతారు. తర్వాత లాఠీచార్జీలు, ఫైరింగులు జరుగుతాయి. అందువల్ల ధర్నాలు, ప్రదర్శనలు విరమించుకోవలసిందని ఆయన ప్రతిపక్షాలను కోరారు.

మంత్రులు తప్పు చేయవచ్చునని, తప్పులు దిద్దుకోవడానికి సర్వదా సిద్ధమేనని, ప్రతిపక్షాలకు సంబంధించిన విషయంగా చూడబోమని ఆయన చెప్పారు.

గత ఎన్నికలలో పార్టీ టికెట్‌పై ఓడిపోయిన వారు కష్టకాలంలో శ్రీమతి గాంధితో వున్నారని, అందువల్ల వారికి పునర్వ్యవస్థీకరించనున్న పి. సి. సి. [ఐ] డి. సి. సి. లలో ప్రముఖ స్థానాలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. కొందరిని కార్పొరేషన్‌లకు అధ్యక్షులుగా నియమించవచ్చునన్నారు.

మంత్రులు శ్రీ గోపాల రామస్వామి, శ్రీ మర్రి [illegible] కూడా మాట్లాడారు.

ప్రతి జిల్లాలో ఒకరోజు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు 29:

[illegible] ప్రధాని 20 సూత్రాల కార్యక్రమం, సంజయ్ గాంధి 5 సూత్రాల పథకం అమలును, వరుస సహాయ పథకాల అమలును [illegible] జిల్లాలో పర్యటించి సమీక్షిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. [illegible]

[illegible] హాజరవుతారు. ప్రజల రవాణా సౌకర్యాల [illegible] కార్యక్రమాలను లక్ష్యాలు [illegible] చెప్పారు. ప్రతి శాఖకు కొన్ని లక్ష్యాలు నిర్ణయం చేస్తామని ముఖ్యమంత్రి సోమవారం ఇక్కడ విలేఖరులకు చెప్పారు. [illegible]

[illegible]

కలైడోస్కోప్





★ ఒక ప్రైవేట్ రంగం సంస్థ చిన్న చిన్న పొదుపు మొత్తాలను కోట్లాది ప్రజలనుండి సేకరించి జాతీయ ప్రభుత్వానికి అందజేసి దేశ సంక్షేమానికి వినియోగించడం ఎక్కడైనా విన్నారా?

★ ప్రభుత్వం నుండి నేరుగా సహాయం అందుకోకుండానే లక్షలాది జనావళికి ఒక సంస్థ స్వయం ఉపాధి కల్పించడం ఎవ్వరైనా చూశారా?

★ బ్యాంకు, పోస్టాఫీసు సౌకర్యాలు లేని సుదూరంగా వున్న పల్లెలలో నివసిస్తున్న లక్షలాది కుటుంబాల నుండి కోట్లలలో స్వల్ప పొదుపు మొత్తాలను సమీకరించి, రిజర్వు బ్యాంకు అనుమతి లేనిదే ఆ సంస్థ కూడా వినియోగించలేని విధంగా ప్రజోపయోగార్థమై ఆ నిధిని భద్రపరచడం ఏనాడైనా కన్నారా?

★ కేవలం "పియర్‌లెస్ బృందం" మాత్రమే ఇంతవరకూ అటువంటి ఊహాతీతమైన చరిత్రను సృష్టించగలిగింది. అందుకే వారంటారు, పేరును సార్థకం చేస్తూ "పియర్‌లెస్ బృందం" అన్ని విధాలా సాటిలేనిది.

ది పియర్‌లెస్ జనరల్ ఫైనాన్స్ ఎండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కం. లి.
రిజిష్టర్డ్ ఆఫీస్:
పియర్‌లెస్ భవన్, 3 ఎస్ప్లనేడ్ ఈస్ట్, కలకత్తా-700 069
స్థాపితం 1932
మొత్తం ఎసెట్స్ రూ. 115 కోట్లకు పైగా
PRASAD/PGF-20/TEL/80

గంటల పంచాంగం

1980వ సం. డిసెంబరు 12 శుక్రవారం శ్రీ రవుద్ర నామ సం. మార్గశిర శుద్ధ పంచమి రా. 10-07, శ్రవణం ప. 3-04, వర్జ్యం సా. 7-03 ల 8-39 కు.

1980వ సం. డిసెంబరు 13 శనివారం శుద్ధ షష్టి రా. 9-19, ధనిష్ఠ ప. 1-11, వర్జ్యం రా. 10-03 ల 11-37 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరము ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ రవుద్రనామ సం. మార్గశిర శుద్ధ పంచమి శుక్రవారం

బ్రెజ్నేవ్ పథకం

భారతీయ పార్లమెంటు సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బెజ్నేవ్ పారశీక ఖాతం దేశాల శ్రేయస్సు కోసం ఒక అయిదు అంశాల కార్యక్రమాన్ని వివరించారు. ఈ ఖాతం ప్రాంతంలో ఎక్కడా ఇతర దేశాలవారు సైనిక స్థావరాలు ఏర్పరాదని ఆయన అన్నారు. అణ్వస్త్రాలని ఇక్కడ ఎక్కడా ఉంచరాదని కూడా అన్నారు. పారశీక ఖాతం తీరంలో ఉన్న దేశాల మీద దాడి చెయ్యటం కాని, వాటిని బెదిరించటం కాని, వాటి అంతరంగిక వ్యవహారాలలో కలుగచేసుకోనటం కాని తగదన్నది మరొక అంశం. ఈ ప్రాంతంలో దేశాలు తటస్థంగా ఉంటాయి కాబట్టి వాటిని సైనిక ఒప్పందాల లోకి లాగే ప్రయత్నాలు జరుగరాదన్నది మూడవ అంశం. నాలుగవ అంశం ప్రకారం ఏదేశంలో ఉన్న సంపద మీద ఆదేశానికి హక్కు ఉంటుంది. శ్రీ బెజ్నేవ్ పథకంలోని చివరి అంశం ఇక్కడి వ్యాపార కార్యక్రమాలకి ఎటువంటి భంగపాటూ రాకూడదని చెబుతోంది. పశ్చిమ ఆసియాదేశాలలో కొన్నిటికి పారశీకఖాత ప్రదేశంతో ఎన్నో రకాల సంబంధాలు ఉన్నాయి. వీటికి అంతరాయాలు రాకూడదని శ్రీ బ్రెజ్నేవ్ సూచన. పశ్చిమ ఆసియాదేశాలలోని ప్రజలలో ఎక్కువమంది జీవన విధానాలు పాశ్చాత్య దేశాలలోని వారి జీవిత విధానాలకన్నా కొంత భిన్నంగా ఉంటున్నాయి. కాని, చమురు లేదా పెట్రోలు వలన ఇక్కడ వచ్చే మార్పులు మరింతగా పరిణామం చెందుతున్నాయి. దీని ఫలితంగా కొంత సంచలనం తప్పదు. ఇక వివిధ దేశాలమధ్య వైరాల సంగతి సరేసరి. ఇరాన్, ఇరాక్‌లకి పడటం లేదు. ఇటువంటి వైరాలు ఇంకా వేరే ఉన్నాయి. ఒకప్పుడు కొన్ని పాశ్చాత్య దేశాలవారు కొన్ని పశ్చిమ ఆసియాదేశాలలో తమ చెప్పుచేతలలో ఉంటారనిపించే వారిని బాగా బలపరిచారు. ఇటువంటి ఏర్పాటులు ఇంచుమించు అన్నీ విఫలం అయ్యాయి. కొన్ని రాజకీయ - సాంఘిక వాదాలని బలపరిచేవారు ఇతరుల వ్యవహారాలలో పెత్తనం చెయ్యకుండా ఉండలేరు. అమెరికా ఒకప్పుడు ఇతర దేశాల వ్యవహారాలలో వెరవకుండా కలిగించుకునేది. ఇప్పుడు వియత్నాం, క్యూబా వంటి దేశాలు కొన్ని విదేశాల రాజకీయాలలో నయితం కలుగజేసుకుంటున్నాయి. రష్యా నయితం కొన్ని దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకుంటోంది. భారతదేశం, రష్యావంటి దేశాలు చేసే ఉద్ఘాటనలు కొన్ని అరబ్బు దేశాలమీద తమ ప్రభావాన్ని చూపించలేకపోతున్నాయనే అనుకోవాలి. పశ్చిమ ఆసియా దేశాలలో ఎంతో కాలంగా నిలిచిన కొన్ని వ్యవస్థలని ఒక్క పెట్టున మార్చటం ఏమాత్రం తేలిక కాదు. అయినప్పటికీ పశ్చిమ ఆసియా అంతా శాంతికి, అహింసకి ఇప్పటి కన్నా ఎక్కువ విలువ లభించ గలదని ఆశించాలి.

రాష్ట్ర గవర్నర్ల తొలగింపు - రాజ్యాంగరీత్యా పరిశీలన

శ్రీ ప్రభుదాస్ పట్వారిని తమిళనాడు గవర్నర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్రపతి ఈ మధ్య వేడుత్తరువు జారీ చేయడం జరిగింది. అయితే ఈ ఉత్తరువులో ఎటువంటి కారణాలు పేర్కొనబడలేదు. ప్రజాస్వామ్య దేశంలో అతి చిన్న ఉద్యోగిని తొలగించాలన్నా న్యాయమైన, సక్రమమైన కారణాలు చూపించాలి అని చట్టాలు తెలియజేస్తున్నాయి. అలాంటప్పుడు రాజ్యాంగ రీత్యా రాష్ట్రపతిచే నియమితుడై, ఒక రాష్ట్రానికి దాదాపు పాలకుడు వంటి మహారాజులా చలామణి అయ్యే గవర్నర్‌ని అకారణంగా తొలగించడం న్యాయమేనా? అన్న ప్రశ్న వేసు ఉదయించింది.

ప్రజాస్వామ్యంలో గవర్నర్ కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధి వంటివాడు. రాష్ట్రపతికి ఏజెంట్‌లా పనిచేస్తాడు. 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యం' అన్న పుస్తకంలో మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ శ్రీ పాఠక్ 'గవర్నర్ల పాత్ర' అన్న అధ్యాయంలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ "గవర్నర్ రాజ్యాంగం నుంచి అధికారాలను పొందుతాడు. దేశానికి రాష్ట్రపతి ఎటువంటి వాడో గవర్నర్ రాష్ట్రానికి కట్టుబడి వాడు." అని తెలియజేశారు. (రాజ్యాంగ రీత్యా గవర్నర్ అంటే అనేక బాధ్యతలు, విధులు కలిగియున్న ఉన్నతమైన పదవి. రాష్ట్ర కార్యనిర్వాహక వర్గం అధికారం మొత్తం గవర్నర్‌కి ఇవ్వబడటమే కాదు. ఏ ఉత్తరువు అయినా గవర్నర్ పేరిట వెలువడవలసిందే. శాసన సభ సమావేశాలు జరగని సమయాలలో "ఆర్డినెన్సు" జారీచేయడం ద్వారా గవర్నర్ శాసనాలు చేసే అసాధారణ అధికారాన్ని కలిగి యున్నాడు. సర్వసత్తాక స్వాతంత్ర్య అధికారం కలిగి గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వ్యక్తికి న్యాయస్థానాలు విధించిన శిక్షను రద్దు చేయడానికి, తగ్గించడానికి, విడుదల చేయడానికి అధికారాన్ని కలిగి యున్నాడు. శాసన సభలను సమావేశపరచడానికి, రద్దు చేయడానికి కూడ గవర్నర్‌కి అధికారం ఇవ్వబడింది. అంతే కాదు ఏ రాష్ట్రంలో వరుసైనా రాష్ట్ర ప్రభుత్వం కనుక రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నప్పుడు రాష్ట్రపతికి నివేదిక సమర్పించి అద్వారా ఆర్టికల్ 356 క్రింద రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడానికి మార్గం ఏర్పరుస్తున్నాడు. ఇంతటి ఉన్నత ఉద్యోగిని తొలగించడానికి రాజ్యాంగంలో ఎటువంటి నిబంధనలు లేవు.

రాజ్యాంగం ఆర్టికల్ 155, ప్రకారం రాష్ట్రపతి రాష్ట్ర గవర్నర్‌లని నియమిస్తాడు. ఆర్టికల్ 156 ప్రకారం రాష్ట్రపతికి సదభిప్రాయమున్నంతవరకూ గవర్నర్ అధికారంలో ఉంటాడు. ఈ ఆర్టికల్ ప్రకారమే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రభుదాస్ పట్వారీని గవర్నర్ పదవి నుంచి తొలగించడం జరిగిందని, అందువల్ల రాజ్యాంగ రీత్యా అది సక్రమమైన చర్యేనని ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. రాజ్యాంగ రీత్యా తనంత తానుగా రాజీనామా ఇవ్వకపోతే, గవర్నర్ సాధారణంగా ఐదు సంవత్సరాలు ఆ పదవిలో ఉండవచ్చు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి కేంద్ర మంత్రి మండలి సలహాలను దాదాపుగా పెడచెవిని పెట్ట వీలులేదు అందువలన దేశంలోని గవర్నర్ల నియామకాలు కూడ కేంద్ర మంత్రి మండలే నిర్ణయిస్తుంది. గవర్నర్లను నియమించే అధికారం రాష్ట్రపతికి ఉన్నది కాబట్టి, వారిని తొలగించే హక్కు కూడ రాష్ట్రపతికి ఉందని అధికార వర్గం వారి వాదన. అయితే గవర్నర్లను తొలగించడానికి ఆర్టికల్ 156 ని సాధనంగా ఉపయోగించాలంటే తగిన కారణాలు సూచించవలెనా? లేదా? అన్న ప్రశ్న నేడు ఉదయించింది. ఎందుకంటే 'రాష్ట్రపతికి సదభిప్రాయమున్నంత వరకు' అన్న వాక్యాన్ని 'కేంద్ర మంత్రివర్గానికి సదభిప్రాయమున్నంత వరకు' అని అర్థం చేసుకోవచ్చు. అలా అయితే కేంద్రంలో ఒక పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియమించిన గవర్నర్ల పట్ల, తరువాత అధికారంలోకి వచ్చిన పార్టీకి దురభిప్రాయం ఏర్పడితే వారిని తొలగించ వచ్చునా? సరిగ్గా ఆ ప్రశ్నే యిప్పుడు మేధావుల్ని సైతం కలవర పరుస్తోంది.

1979 లో సుప్రీం కోర్టు ఒక కేసులో యిచ్చిన తీర్పులో రాష్ట్ర గవర్నర్ భారత ప్రభుత్వోద్యోగి కాదు అని ప్రకటించింది. దీనికి ఐదుగురు జడ్జీలతో కూడిన ధర్మ సింహాసనం యిచ్చిన కారణాలివి. "ఏ ఉద్యోగం అయినా కేంద్ర ప్రభుత్వాధికారానికి లోబడి ఉంటే ఆఉద్యోగాన్ని నిర్వహిస్తున్న వ్యక్తి కేంద్ర ప్రభుత్వోద్యోగి అవుతాడు. ఈ కారణం దృష్ట్యా పరిశీలిస్తే, గవర్నర్ కేంద్ర ప్రభుత్వ అధికారానికి లోబడి పని చేయడం లేదు. అతని కార్యాలయం కేంద్ర ప్రభుత్వానికి విధేయమైన లేదా ఉపయుక్తమైనది కాదు. అంతే కాదు గవర్నర్ తన విధి నిర్వహణలో ఏర్పడిన లోపాలకు కేంద్రానికి సంజాయిషీ యివ్వ నవసరం లేదు. అందువలన తన అధికార పరిధిలో లేని ఉద్యోగిని ఉద్యోగంనుంచి తొలగించడానికి కేంద్ర ప్రభుత్వానికి హక్కు లేదని సుప్రీం కోర్టు స్పష్టంగా తెలియజెప్పింది. 'సదభిప్రాయాన్ని' ప్రాతిపదికగా తీసుకుంటే ఆర్టికల్ 75[4] ప్రకారం కేంద్ర మంత్రి మండలి కూడా రాష్ట్రపతికి సదభిప్రాయమున్నంత వరకే అధికారంలో కొనసాగగలదు. అలాగని రాజ్యాంగ రీత్యా ఈ ఆర్టికల్‌ను ఉపయోగించి రాష్ట్రపతి, పార్లమెంటులో మెజారిటీ కలిగిన కేంద్ర మంత్రి మండలిని రద్దు చేయలేడు కదా! కేంద్ర మంత్రి మండలిని ఆర్టికల్ 75 [4] ప్రకారం తొలగించలేని రాష్ట్రపతి అటువంటి ప్రాతిపదికే కలిగిన ఆర్టికల్ 156 అనుసరించి గవర్నర్‌ని తొలగించడం సమంజసమవుతుందా?

రాష్ట్రపతి గవర్నర్లనే కాదు నియమిస్తున్నది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను, ఇతర న్యాయమూర్తులను యింకా అనేక మందిని నియమిస్తున్నాడు. ఈ నియామకాలన్నీ కూడ కేంద్ర మంత్రిమండలి అభీష్ట ప్రకారమే జరుగుతాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అయితే సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను తొలగించడానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలున్నాయి. ఇటువంటి నిబంధనలు గవర్నర్‌ల తొలగింపు విషయంలో ఏవీ లేవు. ఈ విధంగా రాజ్యాంగంలో గవర్నర్లను తొలగించడానికి ఎటువంటి నిబంధన ప్రవేశ పెట్టక పోవడం మన రాజ్యాంగ నిర్మాతలు ఆ గవర్నర్ పదవికి యిచ్చిన విశిష్టతే కారణం.

శ్రీ ప్రభుదాస్ పట్వారీ జనతా ప్రభుత్వం నియమించిన గవర్నర్. గవర్నర్ పదవిని చేపట్టి అప్పుడే మూడేళ్లు కావస్తోంది. ఈ మధ్య కాలములో కేంద్రంలో ఇందిరాకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో శ్రీ పట్వారీకి, కేంద్రానికి మధ్యవిభేదాలు పొడసూపాయి. కొద్ది కాలంగా తమిళనాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న అన్నా డి. ఎం.కె. పట్ల శ్రీ పట్వారీ అమిత మొగ్గు చూపుతున్నారని ఆరోపిస్తూ ఆ రాష్ట్రంలోని ప్రతిపక్షాలు [ఇందిరాకాంగ్రెస్, డి.ఎం.కె.] రాష్ట్రపతికి ఒక నివేదికను సమర్పించారు. దాని ఫలితమే శ్రీ ప్రభుదాస్ పట్వారీకి ఉద్వాసన.

ముప్పయ్యేళ్ల భారత రాజ్యాంగ చరిత్రలో ఒక రాష్ట్ర గవర్నర్‌ని పదవీచ్యుతుణ్ణి చేయడం యిదే తొలిసారి. ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ సరికొత్త సాంప్రదాయం మరి ఎంతవరకు సక్రమమైనదో కాలమే తీర్పు చెప్పగలదు.

— చిలకమర్రి సత్యనారాయణ

తెలుగు

ప్రశ్నాపత్రంలో అవకతవకలు

ఆర్యా, ఇంటర్ ప్రశ్నా పత్రాలలో లిరిగి మరల తప్పులు దొర్లినట్లు తెలియడంలో ఇంక ఇంటర్మీడియెట్ బోర్డు వ్యవహారాలు సరిదిద్దబడవేమోనన్న ఆలోచన ఏర్పడుతుంది. మొన్న ఇంటర్ పరీక్షలకు కంప్యూటర్‌ది తప్పు అన్నారు. ఇప్పుడు ప్రశ్నా పత్రం ఇవ్వడంలో తప్పులు దొర్లాయి.

ది. 24.11.80న ప్రారంభించిన ఇంగ్లీషు ప్రశ్నా పత్రంలో అతి ఘోరమైన తప్పులు కనపడినవి. పాఠాలు చెప్పే లెక్చరర్ ఈ ప్రశ్నా పత్రాలు యిచ్చిన ఎడల ఇటువంటి తప్పులు కనుపడే అవకాశం లేదేమో?

నవంబరు 1980 ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీషు పేపరులో మొదటి ప్రశ్నలోనే నీరద్ సి చౌధురి వ్రాసిన పాఠంలో ప్రశ్నను అడుగుతూ ఆర్. కె. నారాయణ వ్రాసిన స్టోరీ అడిగారు. దీనికి మార్కులు 12. అసలు ఆర్. కె. నారాయణ వ్రాసింది న్యూస్ పేపరు హేబిట్. నీరద్ సి చౌధురి వ్రాసింది ఇండియన్ క్రౌడ్స్ లోనిది అడిగారు. ఈ విధంగా ప్రశ్నలు అడిగితే విద్యార్థులు సతమతమవక ఇంకేమవుతారు?

అట్లాగే రెండవ ప్రశ్నలో కూడా తప్పులు దొర్లాయి. ఒక ప్రశ్నకు బదులు మూడు ప్రశ్నలు కలిపి ఇవ్వటం జరిగింది. ఇదేమైనా సమంజసమేనా? మీ పాఠాలలో ప్రకృతి వర్ణనను గురించి అడిగారు. అసలు ఉన్న స్టోరీలు ఐదు. అందులో ప్రకృతి వర్ణనతో కూడినవి మూడు. ఇవి వ్రాయాలంటే చాలా టైము దానికే సరిపోతుంది.

గ్రామరులో అభరున ఆర్టికల్ పూరించమన్నారు. మొదటి వాక్యమే తప్పుగా యిచ్చారు. ఎవరిది తప్పు అయినా మాత్రం విద్యార్థులు అవస్థలు పడాల్సిందేనా! మొన్న తక్కువ మార్కులు తెచ్చుకుని ఇప్పుడు బాగా వ్రాద్దామనుకున్న విద్యార్థులందరూ నిరుత్సాహపడవలసిందేనా!

కె. ఎస్. జి. ప్రసాదు, సీనియర్ ఇంటర్, సి. ఇ. సి., మోరి (తూ. గో.)

బ్రాహ్మణుల స్థితి

ఆర్యా, 14.10.80 ఆంధ్రపత్రికలో బ్రాహ్మణుల స్థితిని వర్ణించిన శ్రీ వి. వి. శాస్త్రిగారు శ్రీ రామాయణం రామచంద్రరావుగారి అభిప్రాయముతో ఏకీభవించలేకపోయినందుకు విచారించవలసి ఉన్నది. తమ కులాన్ని దుయ్యబట్టినట్లు కనిపించి బ్రాహ్మణులంపై ద్వేష భావాలు విడనాడి సాధువర్తనులను కించపరుస్తున్నట్లు అర్థం చేసుకున్నట్లు తెలియుచున్నదే కాని భూత వర్తమాన కాలములలో అమలులో ఉన్న నిజాన్ని చదువరులకు దృగ్గోచర పరచినందుకు రామచంద్రరావుగారిని అభినందించి దానిని ఒప్పుకుని తీరవలసినందుకు కొంచెం వెనకాడినట్లు చెప్పకయే చెప్పుచున్నది. గాంధి, అంబేద్కర్, రాష్ టాగూర్, శాస్త్రి అని దేశంగుర్తించినకొన్నిసూచించి, అర్హతలేర్లు మేధాశక్తి, విద్యాధిక్యత గల బ్రాహ్మణేతరులు కూడా అగ్రగణ్యులను దేశం గుర్తించిందని ఉదాహరిపవారే కాని వేదాలను, వేదాంగాలను ఒద్దు పెట్టుకుని హిందూమతం పేరిట దేశపు ఎల్లెడల మర్ఘ గల ప్రతి మహా నగరం మొదలు, అన్ని కుగ్రామాలలో సైతం పురోహితుల మనే పేరుతో ప్రజలను మూఢత్వంలోను, అజ్ఞానంలోను ముంచే ప్రయత్నం జరుగుతుందంటే అది కేవలం బ్రాహ్మణుల స్వార్థ ప్రయోజనంకు తప్పించి వేరు కాదు అని గ్రహించలేదు.

మతాలు, కులాలు ద్వేషంమీద ఆవిర్భవించినవే కాని ఏ దేవుడూ, ఏ శక్తీ ఏర్పాటు చేసి నియమించినవి కావు. కాబట్టి ఏ కులమూ, ఏ మతమూ మరొక దానికి మిన్న కాజాలదు. అట్లు లేడగా చిత్రీకరించుతున్నది. సమాజంలోని కొన్ని వర్గాలు మాత్రమే. రాజుల చెంత చేరి, వారిని పొగడ్తలనుండి మాన్యాలు, ధనరాశులు బహుమతులుగా పొందిన బ్రాహ్మణులకు ఆనాటి రోజులు అట్లులు కావచ్చు. కాని నేటి సమాజం దీనికి సహించదు. అమోదించదు. కాలం మార్పును ఏ శక్తీ ఆపలేదు. త్వరగతిని జరగవలసిన మార్పులు సమాజంలోని ఇలాంటి దుష్టశక్తులు అడ్డు తగలడం వల్ల నెమ్మదిగా వస్తుంటాయి. నెమ్మదిగానైనా సమాజం నిజాన్ని గ్రహించకమానదు. పుణ్యభూమి కర్మభూమి అనబడే ఈ దేశం ప్రాచీన కాలం నుండి బ్రాహ్మణులు చర్చిన వేదాలు, పురాణాలు అనే మత్తు మందు నుండి బ్రతికి బయటపడి పురోగతిని సాధించాలంటే ఈ నత్త నడక తప్పదు. పాశ్చాత్య దేశాల శీఘ్ర పురోగతికి కారణంవేదాలు, పురాణాలు, బ్రాహ్మణ పురోహితుల చాదస్తం, మూఢ నమ్మకాలు లేకపోవడమే.

ఆహార పానీయ, వ్యవహారములలో కఠిన నియమములతో, త్యాగములతోను శాంతి స్వభావముతోను గూడుకొని ఉన్నవారు బ్రాహ్మణులు అన్నారు శాస్త్రిగారు. దీనికి విరుద్ధముగా నున్న బ్రాహ్మణులు వేదకాలంలో మాటటుంచి నేటి సమాజంలో కోకొల్లలు. నాటి ధర్మాలు శిథిలావస్థలోనికి దిగజారుటచేత అనాచార బ్రాహ్మణులున్నారేమో. ఇటువంటి ఆధిక్యత భావాలు విడచి రు సమాజ స్థాపనకు, దేశ సర్వతోముఖాభివృద్ధికి, అందరు కుల మత తత్వం విడనాడి వ్యక్తులుగా సమానంగా కృషిసల్పట కర్తవ్యంగా భావించాలి.

డి. సరోజిని, 15.2.11 కొవ్వూరు

పార్థేనియమ్

ఆర్యా కర్నాటక రాష్ట్రమున ... ముక్కలమ్మ ... చుట్టుకొని ... ఆరోగ్యమునకు హానికరమని, ఈ మొక్క వలన ప్రజలకు ఎలాంటి ఉపయోగము లేదని, దీనిని తొలగించుటయే మంచిదని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు.

ఈ పార్థేనియం మొక్కలు ఒక్క కర్నాటక రాష్ట్రంలోనే కాక ఆంధ్ర రాష్ట్రములో తిరుపతి వద్ద భాకరపేట వరకు వ్యాపించి ఉన్నవని వార్తాపత్రికల ద్వారా తెలియుచున్నది. మన ప్రభుత్వం కూడా దీనిని తొలగించుటకు తగు ఏర్పాట్లు త్వరలో గావింతురని కోరుచున్నాను.

టి.హెచ్.విజయకుమార్, 15.1/4—15, తిరుపతి, చిత్తూరు 517002.

12-12-80 శుక్రవారం

శక సం. 1902 అగ్రహా 21

దినఫలం

మేషం : మెత్తనివారని మెప్పించాలనే ప్రయత్నం చేసే వారుంటారు. ఎంత ప్రయత్నించినా, పనులు సాగేమార్గమేం ఉండు. చిక్కిన అవకాశాలు జారిపోవటం స్వల్పాదాయం దినఫలం.

వృషభం : దైవకార్యానుకూలం, బంధు సమాగమం, హితులతో పరిచయం చేయదలచిన పనులు నెరవేరటం, ఆదాయంలో వృద్ధి, అశ్రయిన్ను ధన లబ్ధి దినఫలం.

మిథునం : పనులకు ఆటంకాలు రావటం, మిత్రులలో, బంధువులతో ఘర్షణ పడటం, పెద్దల అభిమానం పొగొట్టు కొనుట గమనించగలరు. క్రీడా రంగానుభవం గలవారికి అవకాశాలున్నాయి.

కర్కాటకం : నిరంతర కృషి ఫలిస్తుంది. కార్యవిఘ్నం కనిపించినా, పెద్దగా అపకారం జరుగదు. ఆదాయముంటుంది. వైద్య వృత్తిలోని వారికి రాణింపుగల దినం.

సింహం : రాబోయే దినం హాయిగా ఉండగలదనే సూచన కనిపిస్తుంది. అనేక విధాల వ్యయంగా వించదగిన పరిస్థితులు లేరడుతాయి. మాటకు గౌరవం అతిశయించగలదు.

కన్య : ఉద్యోగంలో శ్రమ అధికం, అయినా శ్రద్ధతో కార్యనిర్వహణం గావించితే, సత్ఫలమున్నది. అధికారుల ఆదరణ సంభవం ఆదాయమున్నది. కృషిచేయండి.

తుల : వ్యాపార లాభం, వ్యవహార పరిష్కారమార్గం అధికారులవలన జరుగగలిగిన పనులు చక్కగా నెరవేరే మార్గం గోచరం కాగలదు. ప్రయాణ సూచన గలదు, మానుకొనుటే ఉత్తమం.

వృశ్చికం : కొత్తగా ఏద ప్రారంభించాలని ప్రయత్నం, సొతే లాభదాయకమే బంధువర్గీయుల ఆదరణ అభిమానం గలదినం. ముఖ్య వ్యక్తిని ఎవరినో కలిసికొగలరు. అందుమూలాన మేలు కల్గుతుంది.

ధనుస్సు : బంధువులను కలిసికొగలరు సంతానం మూలాన ఆనందదాయకమైన విషయం వినగలరు. ఆలోచన ఫలించే దినం. రాజకీయంగా ముఖ్యులగు దినం.

మకరం : మీ లౌకికతెలివి మూలాన, అనుకోని విధంగా లాభం గడించగలరు. నూతన వ్యాపార విస్తరణయో! లాభదాయక విషయంలో నిమగ్నమై కృషి చేయటమో జరుగుతుంది.

కుంభం : భారీ వ్యాపారంలో ఇబ్బందులు రాగలవు. జాయింటు వ్యాపారమైతే మరీ జాగ్రత్తగా ఉండాలి. క్రీడా రంగావకాశాలు, రాజకీయం అనుకూలత కొందరకు చెప్పదగిన దినం.

మీనం : ఏమేమో ప్రయత్నాలు చేస్తారు. విధి నిరామం లేకుండా అలోచిస్తారు. అధికారులను, ఆప్తులను అయిన వారిని కలిసికొవలెనని ప్రయత్నిస్తారు. ఏ పనీ సాగదు. ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొండి.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

కిష్కింధా కాండ

యామిజాల పద్మనాభ స్వామి

1 వ సర్గ

అయం హిడియలస్స్యా కాలోరు విరి కానన:
కొకిలాకుల సీమాంతో
దంశలాయా మహానఘ !

కోయిల కూతలు ప్రతిధ్వనించే పరిమేళలతో, మధుర పరిమళం గుబాళించే పువ్వుల సమృద్ధిలో, సహజ రమణీయమైన యీ తోట నా ప్రియురాలికి ఎంత యిష్టమో చెప్పలేను.

మన్మథాయాస సంభూతో
వసంత గుణ వర్ధిత:
అయం మాంధక్ష్యతి
క్షిప్రం శోకాగ్నిరచిరాదివ

మదన సంతాప సంభారమై వసంత స్వభావముతో పెరిగిన యీ శోకాగ్ని నన్ను అచిరకాలములో మంటపెట్టేట్టుంది.

...శ్యలిస్యాం వనితాం
పశ్యతో రుచిర ద్రుమాన్
మమాయామాత్మ ప్రవర్దో
భూయస్త్వముపయాస్యతి

నా ప్రియురాలు ప్రక్కను లేదు యీ వృక్ష వైభవాన్ని చూస్తూ ఉంటే నాలో పుట్టిన తాపాన్ని మరింత పెరుగుతూ బాధిస్తుంది.

... వసంతేన
శోకం వర్ధయతే మమ
దృశ్యమానో వసంతశ్చ
స్వేద సంసర్గ దూషక:

మాం హ్యద్య మృగశావాక్షీ
చిం తాశోక బలాత్కృత:
సంతాపయతి సౌమిత్రే!
క్రూర చైత్రవనానిల:

కంటబడిన చీర చెప్పుతోకొట్టి జ్వాలతో మంటపెట్టేట్లుగా ఉంటే, కంటికి కనిపిస్తూ వసంతుడు ఇదే సమయమని చెమట చెరువులో ముంచి తేల్చుతూ మరింత బాధిస్తున్నాడు. అందుచేత చింతతో నేను నా హరిణాక్షి కోసం మరుగుతూ ఉంటే యీ చైత్ర వాయువు మరీ మరగబెట్టేటట్లుంది. ఎలా సహిస్తానో యీ తాపం సౌమిత్రీ!

(సశేషం)

మా ఊరి సమస్య

(ఈ క్రింది 'మా ఊరి సమస్య' పంపిన వారందరికీ ఒక నెలరోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సౌకర్యమును బట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపవలెను.)

తిరుమలాపూర్

1000 దాకా జనాభాగల మా పూరికి గ్రంథాలయం లేదు.

వి. లక్ష్మణ్, తిరుమలాపూర్, రాయిపోలు పోస్టు, వయా గజ్వేలు, [మెదకు] 502278.

పెద్దవంగలి

4000 మంది జనం గల మా పూరికి బస్ సౌకర్యం లేదు.

కె. వెంకటరామయ్య, పెద్దసంగలి, వయా చాగలమర్రి, ఆళ్లగడ్డ తాలూకా, [కర్నూలు].

కొమరవోలు

మాపూరికి రోడ్, బస్, వైద్యం, గ్రంథాలయం సదుపాయాలు లేవు.

బి. వెంకటరామయ్య, వి. సూర్యనారాయణ[టీచరు] సుసూరాంపురం, కొమరవోలు, కొత్తకోట సమాపము, నర్సీపట్నం తాలూకా [విశాఖ].

స్వప్నసుందరి ఐరోపా యాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 11 : పేరుకు తగ్గ అందచందాలతో పాటు నాట్యానికి వన్నె తెచ్చే రూపు రేఖలు అమరిన నాట్యరాణి శ్రీమతి స్వప్న సుందరి ఏప్రిల్, మే, జూన్‌లలో ఐరోపా దేశాలలో పర్యటించనున్నట్లు ఈ ప్రతినిధికి తెల్పారు. ఫ్రాన్స్‌లో జరిగే అంతర్జాతీయ నృత్య ప్రదర్శనలో పాల్గొనబోతున్నట్లు "నృత్య శారద", "శృంగారమణి" బిరుదాంకితురాలు తెల్పారు.

1979 ఆగస్టులో వియన్నాలో జరిగిన అంతర్జాతీయ నృత్య ఉత్సవంలో భారత

ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొన్న ఈమె ఇంగ్లండు, స్వీడన్, డెన్మార్కు, ఫ్రాన్స్, పోలెండ్, స్పెయిన్, స్విట్జర్లండు, ఇటలీ, యుగోస్లావియా, బెల్జియమ్‌లలోనేమి, ప్రాచ్య దేశాలలోనేమి, భారత పట్నాలలోనేమి మొత్తము 1500 ప్రదర్శనలిచ్చినా కూచి పూడి, భరత నాట్య పరిధులను మించిపోలేదు. శ్రీ కె. ఎస్. దక్షిణామూర్తి, పసుమర్తి సీతారామయ్య, వెంపటి చినసత్యం వద్ద ఈమె నాట్య శాస్త్రం అభ్యసించారు.

కూచి పూడి నర్తకులు, నర్తకీ మణులలో (అందరి ప్రతిభ కలిపి చూడగా) ఎవరు గొప్ప కళాకారులని ప్రశ్నించగా, శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ అని ఆమె జవాబిచ్చారు. వారి అభినయం, అన్నింటిలోకి గొప్ప ప్రదర్శనగా ఆమె పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రజతోత్సవాల సందర్భంగా గుంటూరులోను, మరికొన్నిచోట్ల శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించిన శ్రీమతి స్వప్నసుందరి స్వగ్రామం కాకినాడ. ప్రస్తుత నివాసం న్యూఢిల్లీ. తల్లి శ్రీమతి వక్కలంక సరళ సంగీత విద్వాంసురాలు. శ్రీమతి స్వప్నసుందరి భర్త శ్రీ విజయశంకర్ స్వగ్రామం హైదరాబాద్. కథక్ నృత్య కళాకారుడు. టోక్యోలో నృత్య కేంద్రం నిర్వహిస్తున్నారు. ఐదారు సంవత్సరాలలో న్యూఢిల్లీలో నృత్య విజ్ఞాన కేంద్రం నెలకొల్పడం స్వప్న కంటున్న లక్ష్య స్వప్నం.



'ఏస్ అండ్ ది సూపర్ ఏప్'లో ఒక సన్నివేశం.

సిమెంట్‌లో బ్లాక్ మార్కెటింగ్ అవకాశాలు: కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబరు 11: సిమెంటు కొరత ఏర్పడినపుడు బ్లాక్ మార్కెటింగ్ జరిగే అవకాశాలు వుంటాయని పరిశ్రమల మంత్రి శ్రీ చరణ్‌జిత్ చనానా లోక్‌సభలో చెప్పారు. శ్రీ కుంభారాం ఆర్య ప్రశ్నకు జవాబిస్తూ సిమెంటు ఉత్పాదనా శక్తిలో 85 శాతం వాడకం జరగాలని ప్రణాళికా సంఘం వర్కింగ్ గ్రూపు అంగీకరించగా, 71 శాతం మాత్రమే వాడకం జరిగినట్లు గత జనవరి—అక్టోబరు లెక్కలు సూచిస్తున్నాయని చెప్పారు. బొగ్గు, విద్యుచ్ఛక్తి సప్లయిలో ఆవరోధాలు అధిగమించవలసి యున్నాయని కొత్తగా సిమెంటు ఫ్యాక్టరీలకు అనుమతిస్తున్నామని వివరించారు. సిమెంటు ఎగుమతి నిషేధించబడినప్పటికీ, భూటాన్ నుంచి — నేపాలుకు జరుగుతున్నాయని తెలియజేశారు.

సిమెంటు పంపిణీ కేంద్రమే తీసుకుంటుందా? అన్న ప్రశ్నకు ఈ విషయం శ్రద్ధగా ఆలోచిస్తున్నారు.

20 లక్షల టన్నుల దిగుమతి

1980—81లో 20 లక్షల టన్నుల సిమెంటు దిగుమతి అవుతుందని కూడా ప్రకటించారు.

మన సినిమాలు



(రు 10ల బహుమతిపొందిన రచన)

కలెక్టరు డాన్సు

మన సినిమాలలో హీరో కలెక్టరు ఉద్యోగంచేస్తూ కూడా క్లబ్‌లో డ్యాన్సులు చేయుట, ఫైటింగ్స్ చేయుట చూపిస్తుంటారు.

టి. ప్రసాదరావు, పాతగుంటూరు.

రష్యన్ వ్యోమగాములు భూమికి తిరిగిరాక

మాస్కో, డిసెంబరు 11: ముగ్గురు అంతరిక్ష యాత్రికులు శాల్యూట్—వ్యోమ కేంద్రంలో రెండు వారాలు గడిపిన భూమికి తిరిగివచ్చారని టాస్ ప్రకటించింది.

లియోనిడ్ కిజిమ్, ఒలెగ్ మకారోవ్, గెన్నాడి స్ట్రెకలోవ్ సి యూజా—3 వ్యోమ నౌకలో సోవియట్ మధ్య ఆసియాలో నిర్ణీత ప్రాంతంలో దిగారు. అంతరిక్ష కేంద్రంలో వుండగా వారు కొన్ని మరమ్మతు పనులు గావించారు. కొన్ని ప్రక్రియలు కూడా జరిపారు. అవి వైద్య, జీవ లాజికల్ పరిశోధనకు సంబంధించినవి.

హైదరాబాద్ టి.వి.

12-12-80 శుక్రవారం

విజ్ఞానసంపద, వార్తాచిత్రం, పిల్లలు—చేలు, క్రీడారంగం— గ్రామీణ క్రీడలు, భాగ్యదర్శిని— సాంస్కృతిక స్వరూపిని.

చరిత్ర కాంగ్రెస్‌లో ఆంధ్ర, ఆంగ్లభాషలపై వివాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 11 : ఇప్పటి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రాంతాలకు సంబంధించిన పరిపాలన సంబంధమైన ప్రతులతో రాజమండ్రిలో కాని, రామచంద్రపురంలోకాని పురాతత్వ భద్రశాలను ఏర్పాటు చెయ్యవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆదివారం నాడు యిక్కడ సమాప్తమైన ఐదవ ఆంధ్ర ప్రదేశ్ చారిత్రక కాంగ్రెస్ మహాసభలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

మెదక్ జిల్లా కొండాపురంలో పెద్ద పెట్టున పురావస్తు పరిశోధన త్రవ్వకాలు నిర్వహించవలసిందనీ, రామప్ప, పిల్లలమర్రి దేవాలయాల సమీపంలో పంట కాల్వలు త్రవ్విన కారణంగా చారిత్రక చిహ్నాలు పోకుండా తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవలసిందని, ద్రాక్షారామంలో చారిత్రక ప్రాధాన్యం కల డచ్ అవశేషాల పరిరక్షణకు కృషి చెయ్యాలని కోరుతూ కూడా తీర్మానాలు చెయ్యబడినవి.

తెలుగుపై విమర్శ

చరిత్ర కాంగ్రెస్‌లో చర్చ తెలుగులో వుండాలన్న విషయం పై సభలో కొంత తర్జన భర్జన జరిగింది. మహాసభలో పాల్గొన్న వారిలో 98 శాతం విద్యాధికులయి వుండగా, తెలుగు రాని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు మహాసభలో పాల్గొంటుండగా చరిత్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బెంగాలీ వ్యక్తి కాగా తెలుగులో చర్చలు జరగాలని అనడం విజ్ఞత అనిపించుకోదని కొందరు సభ్యులు ఘాటుగా విమర్శించారు. ఇంగ్లీషు వారు పోయినా ఆంగ్ల భాష పోరాదని ఎమ్. ఎన్. రాయ్, రాజాజీ వంటి దూరదృష్టి కలవారు చెప్పిన మాటలు విని తెలుగు, తెలుగు అనే హ్రస్వ దృష్టికి ప్రస్తుతానికి స్వస్తి చెప్పి, తెలుగు చరిత్ర అంతర్జాతీయ రంగానికి వెళ్లడానికి వీలుగా ఆంగ్లంలోనే కార్యక్రమాలు నిర్వహించాలని వక్తలు పేర్కొన్నారు. ఇదే ఆచరించబడింది.

చిత్ర సమీక్ష:

ముూడుముళ్ళ బంధం

భార్య వయస్సుకన్నా భర్త వయస్సు ఎక్కువ ఉండడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. భర్త వయస్సుకన్నా భార్య వయస్సు ఎందుకు ఎక్కువ ఉండకూడదు? గోపాల ఆర్ట్ క్రియేషన్స్‌వారి రంగుల చిత్రం 'మూడు ముళ్ల బంధం'లో కథ ఈ ప్రశ్న ఆధారంగా నడుస్తుంది.

తల్లి, తండ్రి లేని రాధ సవతి తల్లి అండన ఉంటుంది. ఎన్నో సంబంధాలు వస్తాయి, పోతాయి. చివరకు ఒక సంబంధం కుదిరి పెండ్లి రోజున ముహూర్తం సమయంలో పెండ్లి కొడుకు మరణిస్తాడు. పెండ్లికొడుకు చిన్నారి తమ్ముడు మురళి, చుట్టలుపక్కాలు రాధను పెడుతున్న చిత్ర హింస చూడ లేక రాధ మెడలో మూడు ముళ్లు వేస్తాడు. మురళిని పెంచి పెద్దచేసే బాధ్యతను స్వీకరించిన రాధకు డాక్టర్ చక్రవర్తి పరిచయమవుతాడు. తన ఆసుపత్రిలో నర్సుగా చేర్చుకొంటాడు. రాధ మంచితనం, అందం, నోరిమి అతడికి నచ్చుతాయి. రాధను ప్రేమిస్తాడు. పెండ్లిచేసుకోవాలనుకుంటాడు. కాని రాధ తనకు ఇదివరకే పెండ్లి అయిందని చెబుతుంది. భర్త ఎవరో మాత్రం చెప్పదు. డాక్టర్ చక్రవర్తి భగ్నప్రేమికుడుగా జీవితాన్ని కొనసాగిస్తాడు. మురళీ పెరిగి పెద్దవాడయ్యి ఒక అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆమెనే వివాహం చేసుకోవాలనుకొంటాడు...

రాధగా మాధవి నటన ఈ చిత్రానికి ప్రాణం పోసింది. ముఖ్యంగా మానసిక సంఘర్షణను మాధవి ప్రశంసనీయంగా తన ముఖకవళికల ద్వారా వ్యక్తం చేసింది. డాక్టర్ చక్రవర్తిగా శరత్‌బాబు హుందాగా ఉన్నాడు. మురళిగా రాజేంద్రకుమార్ ఆతడి ప్రియురాలుగా విజయకళ చలాకీగా నటించారు. అప్పలాచార్య సంభాషణలు కొన్ని కొన్ని సన్నివేశాలలో బాగా నప్పినవి. సత్యం బాణిలు కూర్చిన పాటలు ఒకటి రెండు బాగున్నాయి. దర్శకుడు ముత్యాల సుబ్బయ్య ఆరితేరిన దర్శకుని మాదిరిగా చిత్రాన్ని రూపొందించారు. అయితే చిన్నారి మురళి రాధకు తాళి కట్టిన సన్నివేశాన్నిముందుగానే చూపించకుండా చివరలో రాధ అసలు సంగతి చెప్పినప్పుడు ఫ్లాష్ బ్యాక్‌గా చూపించి ఉండే బాగుండేదనిపిస్తుంది. ఆర్. అప్పన్న సమర్పణలో ఆర్. అశ్వర్థనారాయణ, పాలకోటి రఘురాం రాజమండ్రి పరిసరాలలో నిర్మించిన ఈ చిత్రాన్ని లక్ష్మీచిత్ర వారు విడుదల చేశారు.

— వి. ఆర్.

బ్రెజ్నేవ్ భారత పర్యటన పూర్తి: రాష్ట్రపతి ప్రభృతుల వీడ్కోలు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: రష్యా అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ 4 రోజుల భారత్ అధికార పర్యటన ముగించుకొని నేడు తిరిగి స్వదేశానికి వెళ్ళారు.

రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డితో చర్చలు జరుపుతున్న రష్యా అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్.

పోలెండ్‌లో రష్యా సైన్యం: లోక్‌సభలో ప్రస్తావన

'సంజయ్‌గాంధీ' మేనక పుస్తకం 14న విడుదల

వార్తలు నిరాధారం: రష్యా ఖండన

భారత శ్రద్ధగా గమనిస్తోంది

నరివానర సంతానం

వర్ధమానదేశాలకు భారతీయ డాక్టర్లు

తెలుగు నాటక శత జయంతి

ఏటా రు. 1.30 కోట్ల చేతిపని వస్తువులు రాష్ట్రం ఎగుమతి

ఎం. జి. ఆర్. పై కరుణానిధి పరువు నష్టం దావా

జంట నగరాలలో సినిమాలు

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, డిసెంబరు 11: హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా ఉన్నాయి.

బియ్యం క్వింటాలు:		
సాంబారు(కొత్తవి)2వరకం	రు.	235.00
(పాతవి) 1వరకం	రు.	285.00
జొన్నలు:—		
పచ్చవి	రు.	105.00
తెల్లవి	రు.	157.00
మొక్కజొన్న (లోకల్)	రు.	113.00
రాగులు	రు.	115.00
సజ్జలు	రు.	115.00
గోధుమ బన్సీ	రు.	235.00
షర్బతి	రు.	200.00
కందులు	రు.	283.00
పెసలు	రు.	360.00
శనగలు	రు.	510.00
ఆముదాలు	రు.	290.00
మిర్చి మేలురకం	రు.	600.00
పొట్టిరకం	రు.	420.00
వనుపుకొమ్ములుపొట్టిరకం	రు.	330.00
పొడుగు రకం	రు.	260.00
ఉల్లిపాయలు	రు.	75.00
చింతపండు	రు.	750.00
ధనియాలు	రు.	520.00
బెల్లం[అనకాపల్లి] రకం	రు.	350.00
కూరగాయలు 10 కిలోలకు		
వీరారంపండి:—		
ఆలుగడ్డలు	రు.	19.00
టమాటోలు	రు.	16.00
బెండకాయలు	రు.	18.00
వంకాయలు	రు.	12.50
పచ్చిమిర్చి	రు.	12.50
సబ్జిమండి		
టమోటోలు	రు.	11.00
బెండకాయలు	రు.	21.00
వంకాయలు	రు.	9.00
పచ్చిమిర్చి	రు.	12.50
మోండా మార్కెట్		
ఆలుగడ్డలు	రు.	18.00
టమోటోలు	రు.	14.00
బెండకాయలు	రు.	20.00
వంకాయలు	రు.	13.50
పచ్చిమిర్చి	రు.	10.00
అరటిపళ్ళు పచ్చవి 7గెల	రు.	16.00
ఆపిల్స్ 100 కి		
మహారాజ	రు.	50.00
రాయల్ డెలిసియస్	రు.	100.00

అసెంబ్లీలోనే ధర్నా

అర్జెంటీనా శాంతివాదికి 1980 నార్వే బహుమతి

రాష్ట్రపతి, ప్రధానికి బ్రెజ్నేవ్ ఆహ్వానం

శివశంకర్ రాక

ఉదయం సినిమాలు

సభలు-సమావేశాలు

అగర్వాల్ కేసు: కేంద్రం దరఖాస్తు హైకోర్టు కొట్టివేత

ప్రత్యక్ష చర్యకు తెలంగాణా 4వ తరగతి ఉద్యోగుల హెచ్చరిక

ప్రధాన సచేతక్‌గా బి. టి. ఎల్. ఎన్. చౌదరి నియామకం

పారిశ్రామిక విధానంపై రౌండ్‌టేబుల్ సమావేశం: జనవరిలో ఏర్పాటు

'రా' పై గందరగోళం

అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా అప్పరాశ్చెరువువద్ద వెలయు దీనజన సంరక్షక సేవానంఘము, సంగమేశ్వర గ్రామంయందు 25 మంది విద్యార్థులు ఈ పుణ్యక్షేత్రమున స్వామి శ్రీ రామకృష్ణానందా స్వామివారివద్ద యోగాసనములు నేర్చుకుంటున్న చిత్రము.

రాజాజీపేర అంతర్జాతీయ అధ్యయన సంస్థ: వెంకట్రాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 11: నగరంలో రాజాజీ పేరిట ప్రజా వ్యవహారాలంతర్జాతీయ అధ్యయన సంస్థ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సహాయపడగలదని విద్యాశాఖమంత్రి శ్రీ భవనం వెంకట్రాంరెడ్డి హామీ ఇచ్చారు. భారతీయ విద్యాభవన్ ఆధ్వర్యంలో బుధవారంనాడు జరిగిన రాజాజీ 102వ జయంతి సభకు ఆయన అధ్యక్షత వహించారు.

వివిధ విషయాలపై రాజాజీ అభిప్రాయాలతో ఒక సమగ్ర అధ్యయనంతో, విమర్శనాత్మక విశ్లేషణలతో కూడిన ఒక సంకలన గ్రంథాన్ని ప్రచురించాలని ఆయన సూచించారు. అట్టి గ్రంథ ప్రచురణకు భారతీయ విద్యాభవన్ చేసే కృషికి ప్రభుత్వం తోడ్పాటు వుంటుంది. అనువదించి ఆ గ్రంథాన్ని తెలుగు అకాడమీ ప్రచురించేట్లు చూస్తామన్నారు.

వ్యవసాయ రుణాల విముక్తి చట్టం ద్వారా రాజాజీ రైతులకు ఎనలేని సేవ చేశారని ఆయన ప్రస్తుతించారు. నమ్మిన నిజాన్ని ఆయన గట్టిగా చెప్పేవారు. దేశానికి పెద్ద శత్రువు పి. డబ్ల్యు. డి. అని ఆయన ఆనాడు చెప్పిన మాట ఈనాటికీ ఎదురులేని సత్యమని మంత్రి చెప్పారు.

న్యాయమూర్తి శ్రీ పింగళి జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యానికి ముందూ తర్వాతా దేశం గమ్యాన్ని నిర్దేశించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన రాజాజీ తాను నమ్మిన ఆశయాల కోసం ఎట్టి త్యాగానికైనా వెనుకాడలేదని నివాళులర్పించారు. రాజకీయాలలో నైతిక విలువల పునప్రవేశానికి జీవితాంతం కృషి చేశారు. ప్రజాస్వామ్యానికి రెండు పార్టీల వ్యవస్థ శ్రేయోదాయకమని ఆయన వాదించారని న్యాయమూర్తి శ్రీ రెడ్డి చెప్పారు.

రాజాజీది రాజకీయాలలోనే కాకుండా, కవిత్వం, రచనలలో కూడా అందెవేసిన చేయి అని ఆస్థాన కవి డాక్టర్ దాశరథి వర్ణించారు.

మాజీమంత్రి శ్రీ పెన్నారెడ్డి తిమ్మారెడ్డి రాజాజీతో తనకు గల సాన్నిహిత్యాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ, రాజాజీ తెలుగువారికి విశేషంగా సేవ చేశారని ప్రశంసించారు. భారతీయ విద్యాభవన్ గౌరవ కార్యదర్శి డాక్టర్ పి. శివారెడ్డి స్వాగతం పలికారు.

వెంకట్ అవార్డు కార్టూన పోటీ

హైదరాబాదు, డిసెంబరు 11: యువ వ్యంగ్య చిత్రకారుడు స్వర్గీయ ... జ్ఞాపకార్థం వెంకట్ అవార్డుల ... నిర్వహిస్తున్న కార్టూన పోటీ ఎంట్రీలు పంపడానికి జనవరి 26 ... అని పట్టణ సాధన సమితి ఇక్కడ ... పంపే కార్టూన్లను కార్యదర్శి ... వివేకనగర్, హైదరాబాదు ... పంపాలి. పోటీకి స్వీకరించిన కార్టూన్లలో ఉత్కృష్టమైన కార్టూనుకు 200 రూపాయలు, మూడు వందల రూపా... అవార్డుం మొత్తం రు. 500 ... ఇవ్వనున్నట్లు సమితి ... (హి.స.)

భాగ్యనగర సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన ఆధ్వర్యంలో ప్రసిద్ధ పత్రికా రచయిత శ్రీ నార్ల వెంకటేశ్వరరావుకి సన్మాన సందర్భంగా తీసిన చిత్రం. ఎడమనుంచి కుడివైపుకు శ్రీ కె. కృష్ణారావు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ డా॥ సి. నారాయణరెడ్డి.

రాజధానివార్తలు

వివేకానంద విద్యాసమితి తెలుగు కళాశాల

విద్యానగర్‌లో వున్న వివేకానంద విద్యాసమితి తెలుగు కళాశాల విద్యార్థి సంఘానికి ... విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామిరెడ్డి శివ రేసు ప్రారంభోత్సవం చేశారు. ఆచార్య శ్రీ ... అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ కళాశాల అభివృద్ధిని వివరించారు. ప్రభుత్వం ఈ కళాశాలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణశర్మ నివేదిక చదివారు.

సంఘ సభ్యులచే మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ బి. సత్యనారాయణమూర్తి స్వాగతం చెప్పారు. మంత్రికి సంఘం కార్యదర్శి మహాజరు సమర్పించి విద్యార్థుల, ఉద్యోగుల ఇబ్బందులు తొలగించవలసిందని కోరారు. మంత్రి ప్రసంగిస్తూ కళాశాలను యథాతథంగా స్వాధీనం చేసుకోవడానికి అనేకాలు ఇస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాదిలో ఇది ప్రభుత్వ కళాశాలగా మారి తాను ప్రారంభోత్సవానికి రాగలనన్న ఆశను వ్యక్తం చేశారు. సహాయ కార్యదర్శి శ్రీ ఎ. ప్రేమరాజు వందన సమర్పణ గావించారు. శ్రీ జి. గోపాల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

స్నేహబాంధవి యువజన సంఘం కార్యవర్గం

గౌలిగూడలోని స్నేహబాంధవి యువజన సంఘం సభ్యులు సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శాంతిప్రకాష్‌శుక్లా, ఉపాధ్యక్షులు: డి. రామచంద్రరావు, అదనపు ఉపాధ్యక్షులు: ఎం. అంజన్‌ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి: పి. విజయకుమార్‌ముత్కి, సంయుక్త కార్యదర్శి: ఎం. చంద్రమోహన్, అదనపు సంయుక్త కార్యదర్శి: ఆర్. ఊరింగప్ప, కోశాధికారి: ఎం. సత్యం, ఆర్గనైజింగ్, కల్చరల్, స్పోర్ట్స్ కార్యదర్శులు కూడా ఎన్నుకోబడ్డారు. సలహాదారులు: శ్రీ శివప్రసాద్ [ఎం. ఎల్. ఎ.] శ్రీ వెంకటేశ్వర యాదవ్.

సీతారాంబాగ్ రెసిడెంట్స్ అసోసియేషన్

ఈ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు జరిగాయి. ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు ఎ. వి. రామాచారి: అధ్యక్షులు, సి. వై. ఎల్. ఎస్. ఆచార్య: ఉపాధ్యక్షులు, పి. ఎస్. కుమార్: కార్యదర్శి, పి. వేణు: సంయుక్త కార్యదర్శి, ఎస్. వరదాచారి: కోశాధికారి మరో 9 మంది సభ్యులు.

శిక్షణ స్థానం గురించి విచారణ జరిపించాలని తీర్మానించారు.

... నిర్మించాలని కోరారు. ... శాఖ నిర్లక్ష్యాన్ని ఖండించారు.

పాపయ్యకు మంత్రిపదవి: రైతు సేవా సమాఖ్య హర్షం

చౌటుప్పల్‌లోని ప్రాంతీయ రైతు సేవా సమాఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీ టి. రఘునాథరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర మంత్రివర్గం నల్గొండ జిల్లాకు చెందిన రామన్నపేట నియోజకవర్గ ఎం. ఎల్. ఎ. శ్రీ కొమ్ము పాపయ్య విద్యాశాఖ సహాయమంత్రిగా నియమితులైనందుకు హర్షం ప్రకటించారు. కరువు పరిస్థితులలో ఉన్న నల్గొండ జిల్లాకు మంత్రిగారి అమూల్యమైన సేవలు సర్వదా లభించాలని సమాఖ్య కోరుతున్నది. మంత్రివర్గంలో నల్గొండ జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించినందుకు ముఖ్యమంత్రికి సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది.

కాంగ్రెసు (ఇం) కార్మిక విభాగం కార్యకర్తల సమావేశం

జంటనగరాల కాంగ్రెసు [ఇం] కార్మిక విభాగం కార్యకర్తల కార్మిక సంఘాల నాయకుల సమావేశం ఈనెల చివరి వారంలో జరుగుతుందని కన్వీనరు శ్రీ మహమూద్‌ఖాన్ ప్రకటించారు. ప్రజల, కాంగ్రెసు [ఇం], కార్యకర్తల సమస్యలు చర్చిస్తారని తెలిపారు. ఆహ్వాన సంఘం ఎన్నుకున్నారు.

ఆరోగ్యమంత్రి రాజీనామాకు డిమాండు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: డా. అగర్వాల్‌ను బలవంతంగా పదవీ విరమణ చేయిస్తూ, ప్రభుత్వం తీసుకున్న చర్యను కోర్టు కొట్టివేసి ఆయనను తిరిగి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరుగా హైకోర్టు నియమించిన దృష్ట్యా ఆరోగ్యమంత్రి రాజీనామా చేయాలని లోక్‌సభలో శ్రీ వాజపేయి కోరారు.

ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వుపై ఒక ప్రకటన చేయాలని శ్రీ వాజపేయి కోరగా కోర్టు ఉత్తర్వును ప్రభుత్వం ఆమలు చేస్తుందని ... అవసరమైన ... బలరాంజాక్కర్ అన్నారు.

జాతీయభద్రతా ఆర్డినెన్సు: న్యాయవాదుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 11: జాతీయ భద్రతా ఆర్డినెన్సును చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం తీవ్రంగా నిరసించింది. ఇది 'మీసా' దుర్వినియోగపు చీకటి రోజులను పునర్జీవింప చేసే ప్రయత్నంగా సంఘం అభివర్ణించింది. ఈ ఆర్డినెన్సును సవాలు చేస్తూ, సుప్రీం కోర్టు పరిశీలనలో ఉన్న రెండు రిట్ పిటిషన్లను సమర్థించడానికి సంఘం నిర్ణయించుకుంది.

మార్క్సిస్టు పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు ఇద్దరు శ్రీ ఎ. కె. రాయ్, శ్రీ ఖాన్ సింగ్‌లు పేరు మీద ఈ పిటిషన్లు పెట్టు... హైకోర్టు న్యాయవాది ద్వారా ... న్నారు. [హి.స.]

క్రమశిక్షణతో మెలగాలని యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు గులాంనబీ ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబర్ 11: ప్రధానమంత్రి దగ్గర నుండి అధికారంలో ఉన్నవారందరూ ఒకప్పుడు యువజనకాంగ్రెస్ నుండి వచ్చిన వారేనని, క్రమశిక్షణ ఉన్నప్పుడే ఎవరైనా మనగలుగుతారని అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ గులాంనబీ ఆజాద్ గాంధీభవన్‌లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జరిపిన సన్మాన సభలో మాట్లాడుతూ అన్నారు.

దేశంలో ఏళ్లకాలం యువకులు ఉన్నారని వారిని పాలనా రంగంలోనికి తీసుకొనిరావాలన్నదే స్వర్గీయ సంజయ్ గాంధీ ధ్యేయమని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ పటిష్ట పరిచేందుకు కార్యకర్తలు ప్రజల్లోనికి వెళ్లి రాజనీతి, అర్థ విధానాలు వంటి ఆదర్శాలు ... కొని ప్రజలలోనికి పోవాలని విద్యార్థులకు వచ్చి "జిందాబాద్" "ముర్దాబాద్" నినాదాలు ఇచ్చినంతమాత్రాన పటిష్ఠపడదని ఆయన అన్నారు.

జనతా పార్టీవలె ఇందిరాకాంగ్రెస్‌కు బహునాయకత్వం లేదని, ఈ పార్టీకి శ్రీమతి గాంధీ ఒక్కరే నాయకురాలని ఆమె విధానాలు అమలు జరపడమే కాంగ్రెసు ధ్యేయమని ఆయన అన్నారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు మాట్లాడుతూ దేశంలో ఆర్. యస్. యస్. శక్తులు శ్రీమతి గాంధిని అధికారంలోనుంచి దించివేయాలని ప్రయత్నిస్తున్న తరుణంలో శ్రీమతిగాంధి ఒక ముస్లిం యువకునికి దేశంలో యువజన కాంగ్రెస్ ... లక్ వారిగా నియమించుకొన్నారని శ్రీ ఆజాద్‌ను రాష్ట్రంలోని యువజనులు ఎంతో స్ఫూర్తి పొందారు నిస్తారని అన్నారు.

శ్రీ హనుమంతరావు మాట్లాడుతూ, ... జనతా నుండి కాంగ్రెసులో ప్రవేశించినవారికి ముఖ్యమంత్రి ఉదార స్వభావంతో మంత్రి పదవులు ఇచ్చారని, వారు మంత్రి పదవులు స్వీకరించగానే ఆర్. యస్. యస్. శక్తులను ప్రోత్సహిస్తూ, యువజన కాంగ్రెసును రెండుగా చీల్చాలని ప్రయత్నిస్తున్నారని, ఈ ప్రయత్నం కొరకు వారు వారి మంత్రిత్వ హక్కులను ఉపయోగించుకొంటున్నారని అన్నారు. అయితే శాసనసభలో సభ్యత్వం స్వర్గీయ శ్రీ సంజయ్‌గాంధీవల్ల లభ్యమయిందని, ఇప్పటికీ పదవిలో ఉన్నా లేకపోయినా తాను ఎప్పుడూ శ్రీమతి ఇందిరాగాంధీ అడుగుజాడలలో నడుస్తానని అన్నారు.

శ్రీ కిశోర్‌కుమార్ మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రి, రెవ మంత్రుల మధ్య ఏమీ లేదని, ... ఆర్. యస్. యస్. వాదులున్నారని ... పాల్గొనలేదని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ కోనిజేటి రోశయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర హోంశాఖమంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి, శాసన మండలి సభ్యురాలు శ్రీమతి సంయుక్త బుల్లయ్య ప్రసంగించారు. సభలో యువజన కాంగ్రెస్‌వారు రుణం ప్రసంగిస్తూ సమయంలో శ్రీ ప్రభాకర రెడ్డి, శ్రీ హనుమంతరావు కేకలు వెట్టుకోవడంతో సభను కొంతసేపు ఆందోళన కలిగింది. కార్యకర్తలు సమావేశంమధ్యలో సమావేశంలో ఒకరిపై ఒకరు కేకలుపెట్టుకోవడం జరిగింది. తరువాత శ్రీమతి సంయుక్త బుల్లయ్య శ్రీ ప్రభాకరరెడ్డిని, భేదాలు మరిచిపోయి సంయుక్తంగా పనిచేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. [హి.స.]

ఆటోమొబైల్ ఇంజనీరింగ్ పనివారి వేతనాలు

హైదరాబాదు, డిసెంబరు 11: ఆటోమొబైల్ ఇంజనీరింగ్ వర్కుషాపులలో పనిచేసే మరికొన్ని కేటగిరీల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు నిర్ణయించింది.

స్కిల్డ్—గ్రేడ్ 1 డ్రాఫ్ట్‌మన్ (డాట్‌మన్ రు. 460, స్కిల్డ్—గ్రేడ్ 2 అసిస్టెంట్ ఫోర్‌మన్, జెంచి ఫిట్టర్, మౌల్డర్, గ్రైండర్, హీట్‌ట్రీట్‌మెంట్ ఆపరేటర్, బాయిలర్‌మన్, మెకానిక్, గ్రైండర్, స్ప్రే పెయింటర్, ఫిట్టర్, హెల్పర్, టర్నర్, లైసర్, అసిస్టెంట్ మెకానిక్, కాషియర్, సూపరింటెండెంట్, హెడ్‌క్లర్క్, టెలిఫోన్ ఆపరేటర్, స్టెనో, కోచ్‌బిల్డర్, ఫ్రేడ్‌కోచ్ బిల్డర్ (మెటల్) సేల్ ... రు. 355 ... సెమిస్కిల్డ్ ... లేత్ ఆపరేటర్, ...



కోళ్ళ మేత ఎగుమతి నిలిపివేతకు హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వేతనాలు రేపంపేపు

నిజామాబాదు, డిసెంబరు 11:

కర్నూలు జిల్లా దుర్భిక్ష ప్రాంతంగా ...



మెదకుజిల్లా డొంగల ధర్మవరంలో పశుసంవర్ధక శాఖమంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి రక్షిత మంచినీటి పథకానికి ప్రారంభోత్సవం చేసి ప్రసంగిస్తున్న దృశ్యం.

కర్నూలు జిల్లా దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించాలని ప్రతిపక్షాల డిమాండ్

కర్నూలు, డిసెంబరు 11: కర్నూలు జిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వానికి ఇక్కడి ప్రతిపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి గురించి చర్చించేందుకు అన్ని పార్టీల నాయకులంతో ...

శాఖ కమిటీ సభ్యులు శ్రీ ... తెలియజేశారు.

ఇందుకు రాష్ట్రప్రభుత్వం ముందుకు కిలోల బంగారం, దేవస్థానం కిలో బంగారం సమకూర్చాయని ఆయన ఇక్కడ తెలియజేశారు.

కార్యావరణ సంఘం పిలుపు

ఎన్. జి. ఓ. ల రిలే నిరాహారదీక్ష

జైలునుండి తప్పించుకున్న ఖైదీల పట్టివేత

శ్రీశైలంలో గుడిగోపుర కలశాలకు బంగారుపూత

బ్యాంక్ అధికారుల సమ్మె వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 11:

రష్యా సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ పి.టి. ఎర్మాష్‌కు రేడియో-సమాచారశాఖమంత్రి శ్రీ వసంతసాఠే, ఉపమంత్రి కుమారి కుముద్ జోషి విమానాశ్రయం వద్ద స్వాగతం చెప్పారు.

గిట్టుబాటు కాకపోయినా అయినకాడికి పంటల అమ్మకం

తాండూరు, డిసెంబరు 11: ... అనుసరించిన తప్పుడు విధానాలవల్లనే రైతుల ... రుణ భారం పెరిగిందని, రుణాలను రద్దు ... రైతు ... చేయాలని కోరారు.

పంటలను మార్కెట్టుకు తీసుకువెళ్ళి ... గిట్టుబాటు ధర లభించక పోయినప్పటికి అమ్మి ... రైతుకు పంటకు ... విజయవంతం చేయాలని, ... కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యుడు శ్రీ సి. ... హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

అంతూలే వివర్య: రాజ్యసభలో నిరసన

వి. హనుమంతరావు ప్రవర్తనపై విమర్శ

మంచిర్యాల తాలూకాలో పైపులైను అజాగ్రత్తలు

మంచిర్యాల, డిసెంబరు 11: ...

పెండ్లి ముందు, తర్వాత వ్యక్తిగతగుప్త రోగములకు శాస్త్రీయమైన చికిత్స ... ఆరోగ్యమునకు యవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును.

భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్ Dr. RAI (GOVT. REGD)

రాయ్ మెడికల్ హాల్ ... సికిందరాబాదు ...

అతడు తన వ్యాపారంలో వృద్ధి తీసుకు రాగలిగితే మీరు మాత్రం ఎందుకు తీసుకు రాలేరు?



ఇపుడు సహాయం పొందండి... ఒక పబ్లిక్ సెక్టర్ బ్యాంక్

పబ్లిక్ సెక్టర్ బ్యాంక్‌లు
—ప్రతి రోజూ, ప్రతి చోటా మీ జీవితాన్ని తీర్చిదిద్దేందుకు

హరిజన బాలుర వసతి గృహానికి ప్రారంభోత్సవం

వరంగల్, డిసెంబరు 11: ...

వరంగల్‌లో సినీపాటల పోటీలు

వరంగల్ జిల్లా

ఎల్.ఎల్.ఎం. కోర్సుకై విద్యార్థుల విజ్ఞప్తి

నందనం గ్రామంలో పశువైద్యశాల భవనానికి ప్రారంభోత్సవం

వరంగల్‌లో కొత్త బస్సు సర్వీసులు

వరంగల్, డిసెంబరు 11

పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటుకు అభ్యర్థన

అఖిల భారత చేతి పనుల సప్తాహ

8-15 డిసెంబర్ 1980

ప్రతిదీ ఒక కళాఖండమే!

చేతి నైపుణ్యము చూపే సామగ్రి కొనం...



ఈ వారంలో కొనుగోలు మీద
ప్రత్యేక రిబేట్
అన్ని ప్రభుత్వ హేండిక్రాఫ్ట్స్ ఎంపోరియంలలో—

ఆల్ ఇండియా హేండిక్రాఫ్ట్స్ బోర్డ్
భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్

మహిళాలోకానికి మరపురాని కానుక! చూడండి!

నేడే బ్రహ్మాండమైన విడుదల!

నేడు రాత్రి 9.45 గంటలకు వివిధ భారతిలో రేడియో కార్యక్రమం విని ఆనందించండి.

లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి

'మాంగ్ భరో సజనా'

రాజేష్ ఖన్నా - రేఖా

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

కిషోర్ - మంజు - ఆల్కా - శ్యామ్ - సత్యం

రోజూ 4 ఆటలు 12-00 3-00 6-00 & 9-00 గం.

—S. B. Films Release.

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆట ప్రారంభం!



ప్రతిరోజూ 4 ఆటలు

సాగర్ అబిడ్స్

11-30 మ. 2-15 సా. 6-00 రా. 9-00 గం.

35 ఎం.ఎం. ఏ/సి అలంకార్ సికిందరాబాద్

రోజూ ఒక ఆట మాత్రమే ఉ. 11-00 గం.

నేడే ఉదయం ఆటతో గొప్ప ప్రారంభం!

రాజలక్ష్మీ కంబైన్స్

రోజూ, రేపు & ఆదివారం 4 ఆటలు

ఓడియన్ 70 ఎం.ఎం. ఏ/సి - హైదరాబాద్

ఉ. 11-00 మ. 2-15 సా. 6-00 రా. 9-00 గం.

అజంతా సికిందరాబాద్ - 11-00 2-00 6-00 9-00

రీగల్ హైదరాబాద్ - 11-30 2-45 6-30 9-30

అశోక్ ఏ/సి - హైదరాబాద్ - రోజూ ఒక ఆట ఉ. 11-45 గం.

వెంకటేశ్వర మిర్యాలగూడ

అలంకార్ నల్గొండ

రోజూ ఒక ఆట ఉ. 11-30 గం.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

భద్రాచలానికి ప్రత్యేక బస్సులు

హైదరాబాదు, డిసెంబరు 11: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ నెల 13 నుండి 20 వరకు భద్రాచలానికి ఆర్. టి. సి. ప్రత్యేక బస్సులు నడుపుతుంది.

కొత్తగూడెం, సత్తుపల్లి, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, విజయవాడ, మణుగూరు, ఏలూరు, రాజోలు, అమలాపురం, రావులపాలెం, పిఠాపురం, కాకినాడ, రాజమండ్రి, తుని, రామచంద్రపురం నుండి ప్రత్యేక బస్సులు నడుస్తాయి.

వృప్తి 35 ఎం.ఎం.

సా. 3.30 6.30 & 9.30

విజయవంతమైన 2వ వారం

అడ్వాన్స్ బుకింగ్: ఉ. 11 నుండి మ. 1 గం.

నేడే బ్రహ్మాండమైన విడుదల

శ్రీనివాస 35 ఎం.ఎం. ఏ/సి

రోజూ 3-30, 6-30 & 9-30

అడ్వాన్స్ బుకింగ్: ఉ. 11 నుండి మ. 1గం.

నేడే చూడండి!

నేడు 3 ఆటలు 2-30 6-00 9-00

2-00 6-00 9-00

2-30 6-30 9-30

ప్రభాత్ 35 ఎం.ఎం.

ఏ/సి— హైదరాబాద్

అలంకార్ సికిందరాబాద్

కాకతీయ 70 ఎం.ఎం.

ఏ/సి— వరంగల్

సుందర్ ఖమ్మం

వెంకటేశ్వర కరీంనగర్

శ్రీనివాస మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్: 'ప్రభాత్'లో రోజూ మ. 12 నుండి 2 గం. వరకు మాత్రమే. మిగతా థియేటర్లలో రోజూ ఉ. 11 నుండి మ. 1 గంట వరకు. & సా. 4 నుండి 5 గంటల వరకు కలదు.

నేడే 100వ రోజు

రోజూ 3 ఆటలు 2-30, 6-00 & 9-00



నవరంగ్ నరకి అమర్ మహల్

కర్నూలు జిల్లా ఆత్మకూరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనానికి కేంద్ర మంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య శంకుస్థాపన చేసినప్పటి ఫోటో. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ పి. సి. హెచ్. సాహెబ్‌ఖాన్ కేంద్రమంత్రికి పూలమాల వేస్తున్న దృశ్యము.

డి. డి. ఏ. పై రాజ్యసభలో నిశిత విమర్శ

ఢిల్లీలో చ. మీ. స్థలం రూ. 50 వేలు!

న్యూఢిల్లీ, డిశంబరు 11: ఢిల్లీ అభివృద్ధి సంస్థ [డి. డి. ఏ.] పని తీరుపై నేడు రాజ్యసభలో అన్ని వర్గాలవారు నిశితంగా విమర్శించారు.

కాంగ్రెసు, బి. జె. పి. కాంగ్రెసు [యు] తదితర పార్టీల సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు పనులు, గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ భీష్మనారాయణసింగ్ యిచ్చిన జవాబులు సభ్యులకుసంతృప్తి కలిగించలేదు.

ఢిల్లీ అభివృద్ధి చట్టం క్రింద రూపొందించిన నిబంధనలను సభవారి ముందు ఉంచవలసిందిగా సభాధ్యక్షులు శ్రీహిదయతుల్లా పదేపదే మంత్రిని ఆదేశించారు.

ఢిల్లీ అభివృద్ధి సంస్థ నియమ నిబంధనలు లేకుండా పనిచేస్తోందని, వాణిజ్య కేంద్రాలలోను, ఇతరత్రాను స్థలాలను వేలంలో విక్రయించడం ద్వారా చట్టా వ్యాపారానికి అనుమతిస్తోందని, శ్రీ ఎస్. ఎస్. మాథుర్, శ్రీ ప్రకాష్‌మెహరోత్రా, శ్రీ జె. కె. జైన్, శ్రీ ఎన్. పి. షాహి ప్రభృతులు ఆరోపించారు.

పలువురు సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేస్తుండగా, ఈ ప్రశ్నకు హెచ్చు ప్రాముఖ్యం ఉన్నట్లు కనిపిస్తోందని సభాధ్యక్షులు అన్నారు.

శ్రీ బి. పి. మౌర్య, శ్రీ జె. కె. జైన్ [ఇం. కాం.] మాట్లాడుతూ నెహ్రూ ప్లేస్‌లో వేలం వేసిన ఒక స్థలం ఖరీదు చదరపు మీటరుకు 50 వేల రూపాయలను వసూలు చేశారని, న్యూయార్క్, టోక్యో, లండన్ తదితర ప్రపంచ నగరాలలోకన్నా ఇది ఎక్కువ రేటు అని ఢిల్లీ అభివృద్ధి సంస్థతనకు తానుగా ద్రవ్యోల్బణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు.

ప్రభుత్వ విధానానికి అనుగుణంగా వేలం జరుగుతోందని, గిరాకీ— సరఫరా సూత్రం ఆధారంగా ధరలు ఉన్నాయని మంత్రి జవాబిచ్చారు.

అక్రమంగా నిల్వ చేసే వారిని, అక్రమ లాభార్జన పరులను శిక్షిస్తున్నారు కదా అక్రమ లాభార్జన చేస్తున్న ఢిల్లీ అభివృద్ధి సంస్థను కూడా ప్రాసిక్యూట్ చేస్తారా అని శ్రీ జైన్ అడిగారు.

పేదవర్గాలకు వెనుకబడిన వర్గాలకుకూడా ఆసంస్థ ఇండ్లను, ఇండ్ల స్థలాలను సమకూర్చి పెడుతున్నదని మంత్రి చెప్పగా అవును ఒకరి రక్తాన్ని పీల్చి మరొకరికి పంచుతోంది అని శ్రీ జైన్ వ్యాఖ్యానించారు.

నల్గొండ జిల్లా

రూ. 15 లక్షలతో 43 వృధానీటి మళ్లింపు పథకాలు

నాగార్జునసాగరు ఎడమ కాలువ క్రింద చివరి భూములకు నీరు అందడానికి వీలుగ మార్చి మాసాంతానికి 15 లక్షల రూపాయల ఖర్చుతో 43 వృధా నీటి మళ్ళింపు పథకాలను పూర్తి చేయనున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ రాజారెడ్డి తెలియచేశారు.

హుజూర్‌నగర్ తాలూకా తొంగగిరి గ్రామములో ఈదులగండి నీటి మళ్లింపు పథకానికి ఇటీవల ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విషయం తెలిపారు.

కాలువలకు లైనింగ్ చేయడం వల్ల వృధా నీటి మళ్ళింపు పథకాల మూలంగా కాలువ చివరి భూములకు నీరు అందే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

పది సంవత్సరాలుగ స్తంభించిపోయిన వృధా నీటి మళ్ళింపు పథకాలను అమలు చేయడానికి కావాల్సిన నిధులను తక్షణం మంజూరు చేయాలని శాసనసభ్యుడు శ్రీ అక్కిరాజ వాసుదేవరావు విజ్ఞప్తి చేశారు. ఈదులగండి నీటి మళ్ళింపు పథకానికి 1.7 లక్షల రూపాయలు వ్యయమయినా యనీ, ఈ పథకం వల్ల తొంగగిరి మేజరులో సాగరు కాలువ నీరు అందని ప్రాంతంలో 900 ఎకరాలకు నీటి సదుపాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద 75 వృధా నీటి మళ్ళింపు పథకాలను వెంటనే చేపట్టాలని శాసనసభ్యుడు శ్రీ ఒరిబండి లక్ష్మీనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల సాగరు జలాలు చివరి భూములకు అందగలవని ఆయన ఒక ప్రకటనలో కోరారు. కరువు సహాయ పనుల క్రింద నీటిమళ్ళింపు పథకాలను సత్వరం చేపట్టి రైతు కూలీలకు పనులు కల్పించాలని ఆయన కోరారు.

వ్యవసాయదారులకు లైసెన్సులు, పోర్టులు ... కృష్ణా మార్కెట్ ...

... లైబందీ చేయకుండా ఆయకట్టుకు మొత్తం ఆరు తడి పంటలకు నీరు ఇవ్వాలనీ సర్పంచులు కోరారు.

కాలువ చివరి భూములలో వేరుసెనగ పంట పెక్కు గ్రామాలలో వేసినందున డిసెంబరు నెలాఖరు వరకు ఎడమ కాలువకు నీరు ఇవ్వాలని సమావేశం అభ్యర్థించింది.

సమితి పరిధిలో ఉన్న పాఠశాలలు సక్రమంగా పని చేయాలంటే అదనంగా 180 మంది ఉపాధ్యాయులు అవసరమనీ, సమితి విస్తరణాధికారి శ్రీ మహ్మద్ హుసేన్ తెలిపారు.

కోదాడ సమితి సలహాసంఘ సమావేశం

కోదాడ సమితి సలహా సంఘ సమావేశం త్రిపురవరం సర్పంచ్ శ్రీ కె. వి. లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. పంచాయితి సమితులకు, గ్రామ పంచాయితీలకు ఎన్నికలు తక్షణం జరిపించాలనీ, గత 10 సంవత్సరాలుగా ఎన్నికలు జరపనందున కక్షలు, ద్వేషాలు నిండి ఉన్నాయని సమావేశం తెలిపింది.

మిర్యాలగూడ పోస్టాఫీసు రిక్రియేషన్ క్లబ్

మిర్యాలగూడ హెడ్ పోస్టాఫీసు రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు ఇటీవల జరిగాయి. అధ్యక్షుడుగా శ్రీ పి. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం. ఏ. సత్తార్, కార్యదర్శిగా శ్రీ ఆర్. ఎన్. స్వామి, సహాయకార్యదర్శిగా శ్రీ ఎం. డి. జిలానీ, కోశాధికారిగా శ్రీ కె. ... ఎన్నికయ్యారు.

విద్యార్థి సమాఖ్య మహాసభ

హుజూర్‌నగర్ తాలూకా భారత విద్యార్థి సమాఖ్య మహాసభ ... జరిగింది ...

చౌటుప్పల్ చేనేత సహకార సంఘం సమావేశం

చౌటుప్పల్ చేనేత సహకార సంఘం సమావేశం ఇటీవల జరిగింది ...

బస్సుచార్జీల హెచ్చింపుకు నిరసన

...

బేతవోలు చెరువుకు సాగర్ నీటికై అభ్యర్థన

...

కె. వి. చలం స్మృతికి నంతాపం

...

స్త్రీపై అత్యాచారం: ఏడాది కఠిన శిక్ష

చందలవార్లపేట, డిసెంబరు 11: గత జనవరిలో జరిగిన ఈ సంఘటనపై రూరల్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. రాజారెడ్డి కేసు నమోదు చేశారు. సంజయ్య అదే గ్రామ నివాసి మద్దెల రాజవ్వపై ... చెందిన శ్రీమతి ... రాతితో కొట్టి ... అత్యాచారం తలపెట్టినందుకు మున్సిఫ్ మేజిస్ట్రేటు సంజయ్యకు ఏడాది కఠిన శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. కారాగారం ... అత్యాచారం తలపెట్టినందుకు నెలల కఠిన జైలు శిక్ష, రాతితో కొట్టి గాయపరచినందుకు ఆరు నెలల అదనపు జైలు శిక్షను విధించారు.

శ్రీమతి రాజవ్వ వీధి భాగోతం చూసి రాత్రి పూట తిరిగి వస్తుండగా సంజయ్య ఆమెపై అత్యాచారం చేయబోయాడు. ఆమె అరుపులు విని పరిగెత్తుకొని వస్తున్న ప్రజలను చూసి ఆమెను రాతితో కొట్టి పారిపోయాడు. శ్రీమతి రాజవ్వ ... యంచిని ద్రిగ్బాంతి చెంది విషం తిని ... మరణించాడు. [హి.స.]

కావలెను

అగ్రికల్చరల్ కోర్సులో శిక్షణ

స్థానములు: ఫీల్డుమెన్, ఫీల్డు అసిస్టెంటు, స్టాకిస్టు. విద్యార్హత: 7th Pass to డిగ్రీ / ఫెయిల్.

వయస్సు 15—32 ఏ. శిక్షణ కాలము 2 ... స్టయిఫండు రు. 105లు పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పై ఉద్యోగములలో నెలకు రు. 450 నుండి 750 వరకు జీతము పొందుదురు. హాస్టలు, పుస్తకములు, భోజనము ఉచితము. అప్లికేషను మరియు ప్రాస్పెక్టస్ కొరకు రు. 2 లు ఎం. ఓ. చేసి పొందవచ్చును. పోస్టల్ ట్యూషను కూడా కలదు. ఖాళీలు పరిమితం.

జై కిసాన్ అగ్రో టెక్నికల్ ట్రైనింగ్ కాలేజీ, చిలకలూరిపేట, 522616.

ఎఫ్. సి. ఐ. చే ఉప్పుడు బియ్యం కొనుగోలుకు వినతి

భారత ఆహార సంస్థ ఉప్పుడు బియ్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఉప్పుడు బియ్యాన్ని అమ్ముకునే వ్యాపారస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని, భారత ఆహార సంస్థ ఉప్పుడు బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి, వాణిజ్యమండలి అధ్యక్షుడు ఒక వినతి పత్రం సమర్పించారు. (హి.స.)

రైల్వే ఉద్యోగుల ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 11: కోర్కెల సాధనకై రైల్వే ఉద్యోగుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో సికిందరాబాదులోని దక్షిణమధ్య రైల్వే డివిజనల్ కార్యాలయం ఎదుట 8వ తేదీన ప్రదర్శన జరిగింది.

అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య ఆదేశానుసారం ... దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన ... భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి ... కార్యక్రమాన్ని నిర్వహించారు.

కక్ష సాధింపు చర్యలను విరమించుకోవాలనీ, 8.33 శాతం బోనస్ ... ఇవ్వాలనీ, కాంట్రాక్టు కూలీలను ... సిబ్బందిగా ... సంస్థలలో ... సిబ్బందికి ... ధరలకు ... చేయాలని కోరారు.

సి. పి. డబ్ల్యు. డి., హైదరాబాద్

సి. ఆర్. పి. ఎఫ్. క్యాంపస్, హైదరాబాదు వద్ద సైకిల్- కం - స్కూటర్ షెడ్ సైకిల్ స్టాండులో సహా నిర్మించుటకు సీల్డు టెండర్లు ... 22.12.1980 నాడు మ. 3 గం.ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం.—I, సి. పి. డబ్ల్యు. డి., సుల్తాన్‌బజార్, హైదరాబాద్—1 వారిచే ... అంచనా విలువ రు.54514/- ... రు. 20/-... 20.12.80 ... 10.12.80 ...

davp 635(1895)/80

సెంట్రల్ ప్రాజెక్టు, విశాఖపట్నం

... నంబరు 19 ... 20.12.80 ... 1.50 లక్షలు ... రు.3,750/- ...

davp 681 (68)/80

దక్షిణ మధ్య రైల్వే

వేలం అమ్మకం నోటీసు

మెహబూబ్‌నగర్‌వద్ద గూడ్సు డెలివరీ చేయబడని ఉప్పుల స్టాకు సరుకును తేదీ: 23—12—1980 (పందొమ్మిదివందల ఎనభై డిశంబరు యిరువది మూడవ తేదీన) బహిరంగవేలంలో అమ్మబడును.

అమ్మకమునకు చూపిన సామగ్రిని వేలంజరుగు తేదీకి రెండురోజులముందుగా ఆఫీసు సమయాలలో మెహబూబ్‌నగర్ స్టేషన్‌నందు తనిఖీ చేసికొనవచ్చును.

బై ఆర్డర్.

డి ఆర్ ఎం/హై బి/ఎం జి/ఎస్. సి. రైల్వే/ సికిందరాబాద్.

PUB 423/80-81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తంతి: TEXTPRINT

ఫోన్: 38431

డైరెక్టర్ వారి కార్యాలయం, ఏ. పి. గవర్నమెంట్ టెక్స్ట్ బుక్ ప్రెస్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్.

టెండరు నోటీసు

ఆర్. సి. నం. P1/9028/80 తేది: 28-11-1980.

క్రింద తెలిపిన సామానులను సప్లయిచేయుటకై రిజిస్టర్డ్ సప్లయర్లు వ్రాయబడిన అతి తక్కువ సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఎంక్వైరీ నం. మరియు వస్తువు.	ముగింపు సమయం మరియు తేది	తెరువబడు సమయం మరియు తేది	టెండరు ఫారం ఖరీదు రు.	టెండరు ఫారములు అమ్మబడు ఆఖరు తేది: బయటి వారికి	టెండరు ఫారములు అమ్మబడు ఆఖరు తేది: స్థానిక వ్యక్తులకు
P1/9028/80 PVC షీట్లు మరియు ... ఒక్కొక్క రకంలో 200 సంఖ్యలు (ఒక్కొక్క షీటు సుమారు 9 కేజీలు)	31.12.80 నాడు మ. 2 గం. లకు	31.12.80 నాడు మ. 3 గం.	10.40	23.12.80	29.12.80

వివరములు, స్పెసిఫికేషను మరియు సామాన్య నిబంధనలతో టెండరు ఫారములు అకౌంట్సు ఆఫీసర్, ఏ. పి. గవర్నమెంట్ టెక్స్ట్ బుక్ ప్రెస్, హైదరాబాద్‌వారి వద్ద పని దినాలలో ... పొందవచ్చును ...

Major Head: "207 Education

Minor Head: B. Secondary Education

Sub Head: 20 C.A.P. Govt. Txt Book Press Sales of Tender form.

2. టెండరు ఫారము ... తిరస్కరించబడును.

DIPR No. 1780/C2/Advt/80

డైరెక్టర్

తెలంగాణ దుర్భిక్ష ప్రాంతాలకు 100కోట్లు: కేంద్ర బృందానికి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 11: తెలంగాణాలో దుర్భిక్ష బాధిత ప్రాంతాల సహాయ కార్యక్రమాలకు రు. 100కోట్లు మంజూరు చేయవలసిందిగా కేంద్రానికి సిఫార్సు చేయాలని తెలంగాణా ప్రాంత ప్లానింగు—అభివృద్ధి సంఘం కేంద్ర బృందాన్ని కోరింది. ఈ బృందం రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలను సందర్శించింది.

సంఘం అధ్యక్షులు శ్రీ [illegible] విశేషంగా ఈ విషయం వెల్లడించారు. సంఘం సభ్యులు ఇటీవల మహబూబ్‌నగర్, పోచంపాడు ప్రాజెక్టు, నల్గొండ దుర్భిక్ష ప్రాంతాలు సందర్శించారని, పరిస్థితులు తీవ్రంగా వున్నవని అధికారులు వద్దారని చెప్పారు. కొన్నిచోట్ల 70 అ. లోతుకు వెళ్లినా నీరు లేదని, వ్యవసాయ బావులలో నీటిమట్టం బాగా తగ్గిపోయిందని, 7 ఎకరాలకు నీరు అందించే బావి స్తుడు 1 ఎకరానికి కూడా సరిపడ్డం లేదు. ఇవ్వలేకపోతోందని పశుగ్రాసం కొరత వలన రైతులు తమ పశువులను చవకగా సాయి వాండ్లకు అమ్మివేస్తున్నారని వివరించారు.

[illegible] పంపిణీ నిర్మాణం పూర్తి చేయడం, [illegible] ఎత్తిపోతల పథకాలు, ముఖ్యంగా కాళ్వర [illegible] నిర్మాణం లకు వెంటనే నిధులు సమకూర్చాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తి కావడానికి రు. 30 కోట్లు మంజూరు చేయవలెనని కోరాము. అవి పూర్తయితే వరంగల్లు, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగరు జిల్లాలలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.

నాగార్జున సాగరునుంచి రెండవ పంటకు గాను తెలంగాణకు 19 టి. ఎం. సి. నీరు కేటాయించబడింది. ఆయకట్టు సిద్ధం కానందున నీరు వాడకం జరగడం లేదు. కనుక [illegible] నిర్మాణం, శ్రీశైలం ఎడమకాలువ చేపట్టడం అవసరమవుతున్నది.

గోదావరి నదీ నీటి వాడకం నోసెంటురుగాను ఒక ఉన్నతస్థాయి కాలువను త్రవ్వించాలి. దానివలన కరీంనగరం, వరంగల్లు, నల్గొండ ప్రాంతాలకు లాభం కలుగుతుంది.

కమిటీ సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు [కమ్యూ—ఎం. ఎల్. ఎ.] తెలంగాణాలో సహాయ కార్యక్రమాలు ఉద్యమరీతిగా జరగాలని, లేనట్లైతే దారుణమైన పరిస్థితి కూడా ఏర్పడుతుందని, ఆయా ప్రాంతాల్ని అభివృద్ధి చేయాలని కోరారు. నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టంచేశారు.

కమిటీ ఈనెల 26,27 తేదీలలో పర్యటన చేస్తుంది. అరవ ప్రణాళికలో జూరాల ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు, కర్ణాటకలోని 'భీమా' కాలువను మహబూబ్‌నగరు జిల్లాకు పొడిగించడం, రాజోలిబండ మళ్ళింపు పథకం, విశాఖపట్నం నుంచి వద్దే ముఖ్యమైన విషయాలు పరిశీలిస్తుంది.

బాలల దినోత్సవ సందర్భంగా ఉరవకొండలోని నేతాజీ యూత్ అసోసియేషను వారు నవంబరు 14న ఏర్పాటు చేసిన సభలో ఉరవకొండ తహసిల్దారు శ్రీ బి. సూర్యనారాయణ వ్యాసరచన పోటీలో గెలపొందిన విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం. ఆయనకు ఎడమ ప్రక్కన కూర్చున్న వారు ఉరవకొండ మండలాభివృద్ధి అధికారి శ్రీ బి గోవిందప్ప. ఇదులో సంఘ కార్యదర్శి శ్రీ వేల్పుల సూర్యనారాయణను కూడా చూడవచ్చు.

నాగపూర్‌లో పట్టాభి సీతారామయ్య జయంతి

నాగపూర్, డిసెంబరు 11: ఇక్కడి ఆంధ్ర అసోసియేషన్ వారు డా. పట్టాభి సీతారామయ్య జయంతి జరిపారు. ముఖ్యఅతిథిగా వచ్చిన పారిశ్రామిక వేత్త శ్రీ గంగారాం అగర్వాల్ సమావేశాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జి. ఎం. శర్మ అధ్యక్షత వహించారు. నాగపూర్ రైల్వేస్ డివిజనల్ మేనేజరు శ్రీ ఎం. వి. భాస్కరరావు శ్రీ అగర్వాల్‌ను సభికులకు పరిచయం చేశారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. వి. శివుడు స్వాగతంచెప్పారు.

డా. ఎస్. పి. నాయుడు, ప్రొఫెసర్ [illegible] ఎస్. మూర్తి, డా. త్రివిక్రమయ్య, పట్టాభి సేవలను కొనియాడారు. డా. పట్టాభికి సన్నిహిత సహచరుడు, గాంధేయవాది శ్రీ కె. రామబ్రహ్మం డా. పట్టాభితో తమ అనుభవాలను వివరించారు.

అనంతరం బేబీ మాధవి నృత్య ప్రదర్శన చేసింది. ముఖ్యఅతిథి ఆ అమ్మాయికి, డాన్స్ డైరక్టరు శ్రీమతి హీరా చంద్రశేఖరన్‌తో సహా కళాకారులకు మెమెంటోలు ఇచ్చి సత్కరించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. గాంధి వందన సమర్పణ చేశారు.

ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం

[illegible], డిసెంబరు 11: ఇక్కడ చిన్న [illegible] ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించింది. ఆస్పత్రిలో 500 [illegible] వున్నారు. [illegible] అన్నారని, ఎవరికీ [illegible] లేదని [illegible] వార్తలు [illegible] తెలిపింది.

చిల్లర దుకాణాదారులకు
కొనుగోలుదారులకు
మీకు [illegible]
పాక్ [illegible]
[illegible]
సికింద్రాబాదు [illegible]

క్షామనివారణకు పలమనేరు సమితికి రు. 7 లక్షలు మంజూరు

పలమనేరు, డిసెంబరు 11: క్షామ నివారణ పనులకుగాను చిత్తూరు జిల్లాలోని పలమనేరు పంచాయతి సమితికి రాష్ట్ర ప్రభుత్వం రు. 7 లక్షలు మంజూరు చేసింది. సమితిలో 44చెరువుల మరమ్మత్తులకు రు. 3,33,500, 12 రోడ్ల పనులకు లక్ష రూపాయలు, కొత్తగా బావుల త్రవ్వకానికి రు. 24,000, బావులను లోతు చేసేందుకు రు. 50 వేలు కేటాయించడం జరిగింది.

గిరిజనుల అభ్యున్నతికి నిస్వార్థ సేవ: రాంబాబ్ వినతి

హైదరాబాదు, డిసెంబరు 11: జాతీయాభివృద్ధి ఉద్యమం క్రింద గిరిజనుల అభ్యున్నతికి సమాజం యావత్తూ నిస్వార్థంగా కృషి చేయాలని, వారిని కూడా సంఘంలో సభ్యులుగా గుర్తించి దేశ నిర్మాణంలో పాల్గొనేటట్లు చేయాలని భారతీయ వనవాసీ కల్యాణ్ ఆశ్రమ్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ రాంబ నేగాడే విజ్ఞప్తి చేశారు.

గిరిజనుల సంక్షేమానికై కృషి చేస్తున్న ఈ ఆశ్రమ్ రాష్ట్ర శాఖ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, చిత్తశుద్ధి లేని రాజకీయ పార్టీలు, ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం [illegible] కొండలలో కోనలలో నివసించే గిరిజన ప్రజలు నాగరికులు [illegible] ఈ మహత్కార్యానికి [illegible] వహించాలని కోరారు.

దేశంలో సుమారు రెండు కోట్లకు పైగా [illegible] మంది గిరిజన ప్రజలు [illegible] దుర్భరమైన స్థితిలో ఎండ, వాన, చలి బాధల మధ్య తిండి, గుడ్డ [illegible] లేని పరిస్థితులలో నివసిస్తున్నారు. [illegible]

గిరిజన ప్రజలు అధికంగా ఉన్న మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాలు లోలుతు [illegible] గురయినందు వల్లనే ప్రస్తుతం [illegible] ప్రభావానికి లోనవుతున్నాయని, [illegible] భావాన్ని సంపాదించుకోలేకపోతున్నాయని ఆయన అన్నారు.

క్రిస్టియన్ మిషనరీలకు కూడా నోచుకోని ఈ గిరిజన ప్రజలను ఆదుకుని, వారి స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు నిస్వార్థంతో ముందుకు రావాలని, లేనిపక్షంలో దేశ జనాభాలో ఒక పెద్దభాగం వెనుకబడి ఉండగా అభివృద్ధిని ఊహించడం అవివేకమే కాగలదని ఆయన హెచ్చరించారు.

మొత్తం రెండు వేల జిల్లాలలో ఈ ఆశ్రమం 74 జిల్లాలకు మాత్రమే చేరగలిగి గిరిజనులకు విద్యా వైద్య సౌకర్యాలను కల్పించగలిగిందని, ఈ కార్యక్రమ విస్తృతికి ఇంకా ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పున్నయ్య మాట్లాడుతూ, గిరిజన సంక్షేమానికై ప్రభుత్వం కేటాయించే కోట్లాది రూపాయల నిధులు అసలైన వారికి చేరడం లేదని, పైగా సకిలీ ప్రమాణ పత్రాలతో గిరిజనేతరులు గిరిజనుల రిజర్వేషన్లను ఉపయోగించుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులను సకిలీ ప్రమాణ పత్రాలు, వడ్డీ వ్యాపారస్తులు, వ్యాధులను నుంచి రక్షించడానికి ప్రభుత్వంతో బాటు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజనులలో అభివృద్ధి చెందిన వారు ఆతరువాత తమ జాతుల అభివృద్ధి పట్ల శ్రద్ధ తీసుకోవడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఈ ఆశ్రమం రాష్ట్ర శాఖ సంఘటనా కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలను గిరిజన జిల్లాలుగా గుర్తించామని, ఈ జిల్లాలలో సుమారు 25 లక్షల మంది గిరిజనులున్నారని తెలిపారు.

ప్రాంతీయ అధ్యక్షుడు శ్రీ జి. హరి దత్తారెడ్డి తొలుత స్వాగతం పలికారు. [హి.స]

మత సంస్థలవద్ద 9430 కిలోల బంగారం

న్యూఢిల్లీ, డిసెంబరు 11: దేశంలోని మతసంస్థల వద్ద 1979 అందానికి 9430 కిలోగ్రాముల బంగారం ఉందని ఆర్థికమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

మతసంస్థలు బంగారం కంట్రోల్ చట్టం 1968 మేరకు ప్రకటించిన లెక్కల ప్రకారం ఈ మొత్తం బంగారం విషయం తెలిసిందనీ, దీనిలో రెండు కిలోగ్రాముల బంగారం అట్టిపెట్టుకొన్న సంస్థలను మినహాయించామని ఆయన తెలిపారు. (హి.స.)

యువజన సంక్షేమ సలహా సంఘాలు జనార్ధనరెడ్డి వెల్లడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, డిసెంబరు 11: రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో యువజనసంక్షేమ సలహాసంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు, యువజన వ్యవహారాల మంత్రి శ్రీ పి. జనార్ధన రెడ్డి మంగళవారం సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

జిల్లా సలహా సంఘాలకు కలెక్టర్లు అధ్యక్షులుగా వుంటారని ఆయన అన్నారు. రాష్ట్రంలో యువజన సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు ఈశాఖను ఎటువంటి పనులు సమకూర్చబడగలవని శ్రీ జనార్దన రెడ్డి చెప్పారు.

డిసెంబర్ 14వ తేదీన యువజనదినోత్సవం జరుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఆరోజు స్వర్గీయ సంజయ్‌గాంధి జయంతి సందర్భంగా ఈ ఉత్సవాలు జరుగుతాయని మంత్రి అన్నారు. ఆరోజు సాయంత్రం నిజాం కళాశాల మైదానంలో యువజనఉత్సవం జరుగుతుందని, రాత్రికి పబ్లిక్‌స్టేజిలో బహిరంగసభ, ముషాయిరా జరుగుతాయని శ్రీ జనార్ధనరెడ్డి వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో చురుకుగా యువజన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, యువజన క్లబ్‌లు, యువతుల క్లబ్‌లు, రేడియో వినేవారి క్లబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ జనార్ధన రెడ్డి తెలియజేశారు.

పుట్టిన పిల్లలలో పదోవంతు మంది ఏడాది తిరగకుండానే మరణం

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 11: ప్రపంచంలో గత ఏడాది పుట్టిన పిల్లలలో పదోవంతు మంది ఇప్పటికే చనిపోయారు, మొత్తం చిన్నపిల్లలలో ఐదోవంతు మందికి పౌష్టికాహారం లేదు అని సమితి నివేదిక తెలియచేస్తోంది.

సమితి శిశుసంక్షేమ నిధి అధిపతి జేమ్స్ పి. గ్రాంట్ ప్రపంచంలోని పిల్లలపై నివేదికను సమర్పిస్తూ, కువార్థ, అనారోగ్యాన్ని, నిరక్షరాస్యతను ఈ దశాబ్దిలోనే గణనీయంగా తగ్గించవచ్చునని పేర్కొన్నారు.

వివిధ దేశాల సమస్యలను ఉత్ప్రేక్షించి, ఆదేశాలు సాధించిన ఘనతను బాగా తగ్గించి చెప్పడం అన్యాయమని, భవిష్యత్తుకు ఇది ఎంతో ప్రమాదం లోచ్చునని నివేదికలో పేర్కొన్నారు.

పేదదేశాలలోని ఓటమి పరిస్థితిని దృష్టిలో శ్రీ గ్రాంట్ ఈ విధంగా తెలిపారు. గత రెండు దశాబ్దాలలో నిజమయిన విలువలో సగటు తలసరి ఆదాయం ఒక డాలరు, ఆదాయంలో ఐదింట నాలుగు వంతులు ఆహారానికి ఖర్చు, రక్షిత మంచినీరు లేదు, సగటు జీవితం 50 ఏళ్లు, పుట్టిన వేయి మంది శిశువులలో 150మందికి పైగా శిశువు దశలోనే మరణం.

ప్రపంచంలో 40 కోట్ల మందికి తగిన ఆహారం లేదు, 80 కోట్ల మంది నిరక్షరాస్యులు.

ప్రపంచ జనాభా 440 కోట్లు కాగా వీరిలో గర్భ దారిద్ర్యంలో ఉన్నవారు 70 కోట్ల మంది. వీరిలో 30 కోట్ల మందికి పైగా పిల్లలు.

అనంతపురంలోని రాయలసీమ సహకార శిక్షణా కేంద్రంలో అఖిల భారత సహకార వారోత్సవ సందర్భంగా నృత్యప్రదర్శన ఇచ్చిన కుమారి పి. గీతాంజలికి ముఖ్యఅతిథి దేవాదాయశాఖమంత్రి శ్రీ పి. వి. చౌదరి మెమెంటో అందజేస్తున్న దృశ్యం.

ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యా జోక్యానికి సమర్థన: ప్రధాని వైఖరిపై సుబ్రహ్మణ్యస్వామి విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 11: ఆఫ్ఘనిస్థాన్‌లో సోవియట్ జోక్యాన్ని సమర్థిస్తూ 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీమతి గాంధి కొన్నివ్యాఖ్యలు చేశారని జనతా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామిని విమర్శించారు.

సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ సోమవారం నాడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ "శ్రీమతి గాంధి అంటే మాకు ప్రత్యేక అభిమానం" అని మాట్లాడినందుకు కూడా శ్రీ స్వామి అభ్యంతరం తెలిపారు.

భారత సోవియట్ మైత్రి గురించి సోవియట్ రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక పుస్తకంలో శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిర గురించేగాని పూర్వ ప్రధానులు శ్రీ లాల్‌బహదూర్, శ్రీ మురార్జీ గురించిన ప్రస్తావనే లేకపోవడం దిగ్భ్రాంతికరమని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పవలసిందిగా సోవియట్ నాయకులు తనను కోరినట్లు శ్రీ మురార్జీ సరైన సమయంలోనే వెల్లడించారని అంటూ, ఈ విషయాన్ని నిరూపించేందుకు అధికారికమైన రికార్డులేదని విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనడాన్ని శ్రీ స్వామి విమర్శించారు. ఇజ్రాయెల్ రక్షణమంత్రిగా శ్రీ దయన్ భారత్ పర్యటించినట్లు కూడా అధికారికమైన రికార్డు ఏదీ లేదని ఆయన గుర్తు చేశారు.

పోలాండ్‌లో స్వతంత్ర కార్మిక ఉద్యమాన్ని అణచివేసేందుకు సోవియట్ సైన్యాలు ఆటే పంతో అడుగుపెట్టబోవని శ్రీ బ్రెజ్నేవ్‌నుంచి స్పష్టమైన హామీని భారత ప్రధాని కోరాలని శ్రీ స్వామి డిమాండ్ చేశారు.

షుగర్ మంత్రిని కాను: శ్రీనివాసులురెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 11: "నేను షుగర్ మంత్రిని కాను" అని చక్కెర పరిశ్రమ శాఖామంత్రి శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి అన్నారు. తనను చాలామంది షుగర్ మంత్రి అంటున్నారనీ, తాను షుగర్ మంత్రిని కాననీ, షుగర్ ఇండస్ట్రీ మంత్రిని అని ఆయన నవ్వుతూ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ చక్కెర మిల్లు కార్మికుల సమాఖ్య సోమవారం శ్రీ శ్రీనివాసులురెడ్డిని సన్మానించిన సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

చక్కెర ఉత్పత్తి తమదనీ, దాని పంపిణీనోసే బాధ్యత పౌర సరఫరాల శాఖామంత్రి వెంకటస్వామిగారిదని ఆయన అన్నారు. "పంచదార సప్లై చేయకపోతే ప్రజలు నను కొట్టేలా ఉన్నారు" అని అన్నారు శ్రీ రెడ్డి.

"చక్కెర పరిశ్రమ సిక్ ఇండస్ట్రీ కాదు. ఆర్ మోస్ట్ డెడ్ ఇండస్ట్రీ. ఈ పరిశ్రమను పునరుద్ధరించవలసిన బాధ్యత అందరిమీద ఉన్నది" అని ఆయన పేర్కొన్నారు.

రాజీవ్‌కు అధికారం కట్టబెట్టడానికి శ్రీమతి గాంధి ఎత్తులు

హైదరాబాదు, డిసెంబరు 11: భారతీయుల నిరక్షరాస్యతను దృష్టిలో పెట్టుకొని శ్రీమతి ఇందిరాగాంధి తమ రెండవ కుమారుడి రాజకీయ ప్రవేశం చేయించగా అతడు మరణించడని, ప్రస్తుతం శ్రీ రాజీవ్ గాంధి రాజకీయ ప్రవేశం శ్రీమతి గాంధి ఎత్తుగడలలో ప్రధాన భాగమని జనతాపార్టీ తీవ్రంగా విమర్శించింది.

కొన్ని నెలల్లోనే తాము రాజకీయాలనుండి బయటకు రాగలమని తెలుసుకొన్న శ్రీమతిగాంధి తమ అధికారాన్ని శ్రీ రాజీవ్‌గాంధికి కట్టబెట్టాలని చూస్తున్నారని, తమ కుటుంబ పరిపాలనను శాశ్వతం చేయడానికి ఆకాశవాణి, వార్తాపత్రికలను స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని జనతాపార్టీ రాష్ట్రవిభాగం కార్యదర్శి శ్రీ ఎం. జీవన్‌రావు ఒకప్రకటనలో ఆరోపించారు.

శ్రీమతి గాంధి తర్వాత ఆమె ప్రథమ కుమారుడు శ్రీ రాజీవ్ గాంధి ఒక్కరే ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్(ఐ) నాయకులు భావించడం దురదృష్టకరమని, శ్రీమతిగాంధి ఆమె అనుయాయులు నెహ్రూ వారసత్వాన్ని శ్రీ రాజీవ్ గాంధికి సంక్రమింప చేయడంలో విఫలంకాక తప్పదని ఆయన అన్నారు. (హి.స.)

భూ, జలసంపదల పరిరక్షణకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 11: ఆహారం విషయంలో కొరత రాకుండా దీర్ఘకాలం పుష్కలంగా లభించగల పద్ధతులు రూపొందించాలంటే భూమి, జలసంపద మొదలయినవి శాస్త్రీయ పద్ధతుల కనుగుణంగా పరిరక్షణ, వినియోగం జరగాలని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ ఎం. ఎస్. స్వామినాథన్ సూచించారు. రానున్న కాలంలో అధిక ఉత్పత్తికి అవకాశాలు ఆశాజనకంగా లేవ పోయినా ఇప్పటి టెక్నాలజీకి లోబడి దిగుబడులు పెంపుదల—మూల ఉత్పాదనాశక్తి మధ్య గల అగాధం పూడ్చడానికి ప్రయత్న లోపం అంటూ వుండదని స్పష్టం చేశారు.

16 వ ఆసియా—పసిఫిక్ ఆహారోత్పత్తి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ స్వామినాథన్ వ్యవసాయరంగం పునాది పటిష్టంగావించాలని సూచించారు. ప్రస్తుత పద్ధతులను గురించి మదింపు చేయడం అవసరమన్నారు. రానున్న కాలంలో నేల, సముద్రంపట్ల సమానమయిన శ్రద్ధ చూపాలని రైతులకు, జాలర్లకు సరియైన సేవలు, టెక్నాలజీ సహాయాలు కల్పించాలని కోరారు. దిగుబడికి అవరోధాలను తొలగించడంలో బహుముఖంగా కృషి జరగాలని చెప్పారు.

'యువజన దినం'గా సంజయ్‌గాంధీ జన్మదినం

హైదరాబాదు, డిసెంబరు 11: శ్రీ సంజయ్‌గాంధి జన్మదినం సందర్భంగా ఈ నెల 14వ తేదీని 'యువజనదినం'గా రాష్ట్ర ప్రభుత్వం పాటిస్తుందని యువజన సర్వీసుల రాష్ట్రమంత్రి శ్రీ పి. జనార్ధన రెడ్డి విలేఖరులతో చెప్పారు.

ఆరోజున ఒక సభ, యువజనప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుందని, ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

త్వరలో రాష్ట్ర స్థాయిలో యువజన సలహామండలి ఒకటి ఏర్పాటు చేస్తామని, జిల్లాస్థాయిలో కూడా ఇలాంటి మండలులు వుంటాయని, క్రీడలు, యువజన సర్వీసులకు ముఖ్యమంత్రి బడ్జెట్ కేటాయింపు పెంచుతారని ఆశిస్తున్నామని హోంమంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి విలేఖరులతో చెప్పారు.

క్రీడలు, యువజన సర్వీసుల డైరెక్టరేట్ కోసం ఫతేమైదాన్‌లో ఒక భవనం నిర్మిస్తామని, 14 వ తేదీ ఉదయం 9.30 గంటలకు జూబిలీహాల్‌లో సభ, సాయంత్రం నిజాంకాలేజీలో ప్రదర్శన వుంటాయని హోంమంత్రి వివరించారు.

అస్సాంసమస్య పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం: తైమూర్

గౌహతి, డిసెంబరు 11: అస్సాంలో విదేశీయుల ఉనికి సమస్యకు తృప్తికరమయిన పరిష్కారం కనుగొనడానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి శ్రీమతి అన్వర్ తైమూర్ హామీ నిచ్చారు.

రాష్ట్ర ప్రజల నుద్దేశించి ఇచ్చిన సందేశంలో ఇది ఒక్క అస్సాం సమస్యయే కాదని, యావత్తు దేశానికి సంబంధించినదని, పేర్కొన్నారు. విదేశీయులెవరూ అక్రమంగా అస్సాంలో వుండకుండా చూడడమే తమ ప్రయత్నమని వివరించారు. రాజ్యాంగానికి లోబడి సంప్రతింపులద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చుని సూచించారు. ఉద్రిక్తతను తొలగించి శాంతిని, మామూలు పరిస్థితులను పునరుద్ధరించడం నిమిత్తం కాంగ్రెసు [ఐ] ప్రభుత్వం ఏర్పడిందని స్పష్టం చేశారు.

సంపన్న దేశాల ప్రజాస్వామ్యం భారత్‌కు తగదు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: సంపన్న దేశానికి తగి వుండే ఒక తరహా ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా పేద స్థితిలో వుండే దేశానికి కూడా తగి వుండాలనడం భావ్యం కాదని ఆచార్య వినోభాభావే అభిప్రాయ పడుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎ. ఆర్. అంతూలే ఎ. ఐ. సి. సి. సమావేశంలో చెప్పారు. బ్రిటన్, అమెరికాలకు సరిపడిన ప్రజాస్వామ్యం భారత్ వంటి పేదదేశాలకు సరిపోతుందా? అని తాము అడగగా శ్రీ బావే లేదని జవాబిచ్చారని తెలిపారు.

"మహాత్మాగాంధి, నెహ్రూ వంటి మహనీయులను దృష్టిలో వుంచుకుని భారతరాజ్యాంగం రచించబడింది. అయినా శ్రీ నెహ్రూ, శ్రీమతి గాంధి వంటి నాయకులు ఎల్లకాలం మనకు లభించరు. చిన్నవారిని మనసులో వుంచుకోవాలి. మురార్జీ ప్రభుత్వం ముడింట రెండు వంతులు మెజారిటీ వున్నా పేకముక్కల వలె కూలిపోయిన సంగతి గుర్తుంచుకోవాలని సూచించారు. చరణ్‌సింగ్ ప్రభుత్వం పార్లమెంటు సుద్దతు లేనందున కుప్పకూలింది అని వివరించారు.

సంగారెడ్డిలో లాఠీ ఛార్జి

సంగారెడ్డి, డిసెంబరు 11: అఖిలపక్ష కమిటీ ఇచ్చిన పిలుపు ననుసరించి బస్సుఛార్జీలకు వ్యతిరేకంగా మెదక్ జిల్లా సంగారెడ్డిలో విద్యార్థులు ప్రశాంతంగా ఊరేగింపు జరిపి కలెక్టరుకు మెమొరాండం ఇచ్చి తిరిగి వస్తుండగా పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకొని విద్యార్థులపై లాఠీచార్జి చేశారని, ఈ సందర్భంగా సుమారు ఏభైమంది విద్యార్థులు గాయపడినారని విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ పి. మనోహర్ ఆరోపించారు.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ పి. మనోహర్, ఉపాధ్యక్షుడు శ్రీ శివప్రసాద్, కార్యదర్శి శ్రీ సుధాకర్, శ్రీ సుబ్బారావును పోలీసులు కస్టడీలోనికి తీసుకొన్నారు. [హి. స.]

దేశంలో బిక్షగాళ్లుగా జీవించే బాలబాలికలు 1.48 లక్షల మంది

న్యూఢిల్లీ, డిసెంబరు 11: దేశంలో 1,48,000 మంది బాల బాలికలు బిచ్చగాళ్లుగా జీవిస్తున్నట్లు లోక్‌సభకు సోమవారంనాడు తెలియజేయబడింది. 1971 లో తయారైన జనాభా లెక్కల ప్రకారం వీరంతా 14 ఏండ్ల లోపు వారని కూడా వివరించడం జరిగింది.

శ్రీ సత్యనారాయణ జటియాకు ఇచ్చిన వ్రాతపూర్వక సమాధానంలో, ఈ బిచ్చగాండ్లలో ఎక్కువమంది [48030] పశ్చిమ బెంగాలులో ఉన్నారని, వారిలో, 14600 మంది బాలికలని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ తెలియ చేశారు.

కీసర గుట్టవద్ద లారీ ప్రమాదం: ఆరుగురి మృతి

హైదరాబాద్, డిసెంబరు 11: నగరానికి 40 కిలోమీటర్ల దూరంలోని కీసరగుట్ట వద్ద సోమవారం రాత్రి ఒక ఇసుక లారీ బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు మరణించారు. వీరిలో నలుగురు స్త్రీలు. లారీడ్రైవరు పరారీలో వున్నారు. గాయపడిన వారు ఆరుగురిని రంగారెడ్డి జిల్లా పోలీస్ డిప్యూటీసూపరింటెండెంట్ గాంధి ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపట్ల ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య, హోంమంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి విచారం వెలిబుచ్చారు.

ముఖ్యమంత్రికి ఒక హెచ్చరిక

కాకినాడ, డిసెంబరు 11: రాష్ట్ర మంత్రివర్గంలో తూర్పు గోదావరి జిల్లా వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం కల్పించని పక్షంలో దీని ఫలితాలను రానున్న పంచాయత్, మునిసిపల్ ఎన్నికలలో అనుభవించవలసి ఉంటుందని ఈ వెనుకబడిన తరగతుల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ డి. ఎ. ప్రకాశరావు ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

ఊహించిన దానికన్నా ఎక్కువ సంఖ్యలో మంత్రులను నియమించినప్పటికీ, వెనుకబడిన తరగతులకు తగిన ప్రాతినిధ్యమివ్వక పోవడం శోచనీయమని, ఈ విషయమై జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలు బాధపడుతున్నారని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు భవనములశాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కృష్ణా, మచిలీ[illegible]

బహిరంగ వే[illegible]

నెం. 460[illegible]

ఈ దిగువ పేర్కొనబడిన [illegible] సం.1981—82నకు అనగా ది.1—4—8[illegible] (8) భారతీయ టోల్సు టాక్సు యాక్టు మరియు 1[illegible] దిగువ పేర్కొనబడిన పట్టికలలో సూచించిన ప్రదేశమునందు నిర్దే[illegible] ఎగ్జిక్యూటివ్ యింజనీరు, రహదారులు మరియు భవనములశాఖ, కృష్ణా, [illegible] వారి ఆఫీసునందు బహిరంగ వేలము వేయబడును. అసలు వ్యక్తినుండి [illegible] పొందనిదే అతని తరపున మరో వ్యక్తి పాటలో పాల్గొనుటకు వీలు లేదు.

1. వేలము వేయుటకు సంబంధించిన పూర్తి వివరములు నియమ[illegible] ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్. అండ్ బి., మచిలీపట్నము వారి కార్యాల[illegible] పని చేయు దినముల వేళలలో పొందవచ్చును.
2. వేలము పాటలో పాల్గొనువారు మోతుబరి సర్టిఫికేటు ఆదాయపు పన్ను [illegible] మరియు ధరావత్తు సొమ్ము రు. 1000 (ఒక్క వెయ్యి రూపాయలు మా[illegible] ఎగ్జిక్యూటివ్‌యింజనీరు, మచిలీపట్నంవారికి వేలమునకుముందుగా అందజేయవల[illegible] వేలము పాటలో గెలుపొందిన వారి ధరావతులు ఆదే రోజున వాపసు చేయబడున[illegible]
3. వేలము పాటలో పాల్గొనువారు టోలు టాక్సు యాక్టు మరియు ప్రభుత్వ వుత్త[illegible] జి. ఒ. ఎం. ఎస్. నెం. 570 పి.డబ్ల్యు. (రోడ్సు) ది. 21-5-75 నిర్దేశిం[illegible] అన్ని షరతులకు బద్దులై యుండవలయును.
4. వేలము పాటలో గెలుపొందిన పాటదారు షెడ్యూలులో నిర్దేశించిన విధముగా నిర్దిష్టస్థలములో నిర్ణీతమగు సుంకమును మాత్రమే వసూలు చేసుకొనవలసియుండును మరియు యిట్టి పాటయందు పైన పేర్కొనబడిన ప్రభుత్వ వుత్తర్వులను మరియు కాలానుగుణముగా ఈ సందర్భములో నిర్దేశించబడు ఇట్టి ప్రభుత్వ వుత్తర్వులకును బద్దులై యుండవలెను.
5. తమ స్వంత ఖర్చున క్రమమైన దస్తావేజులు మీద పత్రము వ్రాయించి పాట ఖాయము చేసిన నాటినుండి (15) రోజులలోగా రిజిస్టరు దాఖలు చేయవలసియుండును.
6. వేలము జరిగిన వెంటనే గెలుపొందిన పాటదారు వేలము మొత్తము సొమ్ములో ఒక నెల సొమ్ము వాటి నియమము పాటించు హామీతో పాటు ధరావతు చెల్లించవలయును. మరియు పాట ఖాయపు ఉత్తర్వు అందిన పది రోజులలో రెండు నెలల మొత్తమును చెల్లించవలసియుండును.

వ. నెం.	బ్రిడ్జి పేరు	మోతుబరి సర్టిఫికేటు	వేలమువేయు తేదీ	వేలమువేయు ప్రదేశము	ధరావతు సొమ్ము	వేలమువేయు అధికారి
		రు.			రు.	
1.	వుప్పుటేరు బ్రిడ్జి కి.మీ. 20/10 భీమవరం—గుడివాడ రోడ్డు.	50000	19.1.81 ఉదయం 11.00 గంటలకు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసునందు, మచిలీపట్నమున	1000	ఎగ్జిక్యూటివ్ యింజనీరు రహదారులు భవనములశాఖ, కృష్ణా
2.	వినయుడ్ని గాడి బ్రిడ్జి కి.మీ. 14/2 ఏలూరు—కైకలూరు రోడ్డు.	10000	19.1.81 ఉదయం 11.30 గంటలకు	—డిటో—	1000	—డిటో—

టోల్సు వసూలు చేయు వివరముల పట్టిక

వ.నెం.	వాహనములు	రేటు	1 ꠸
1.	మోటారు సైకిళ్ళు మరియు స్కూటరు	0.50	1 ꠸
2.	ఆటోరిక్షా మూడు చక్రముల మోటారు వాహనములు మరియు ట్రాక్టరులు.	1.00	1 ꠸
3.	కార్లు మరియు టాక్సీలు.	2.00	1 ꠸
4.	స్టేషన్ వాగన్లు మరియు వ్యాన్లు.	3.00	1 ꠸
5.	బస్సులు.	5.00	1 ꠸
6.	లారీలు మరియు పెద్ద వాహనములు.	5.00	1 ꠸

గమనిక:—

1. పైన ఉదహరించిన వాహనములకు ట్రాయిలర్లు తగిలించినచో రెట్టింపు చార్జి చేయబడును.
2. ఒక వాహనము ఒకటి కంటె ఎక్కువసార్లు వంతెనపై నుండి ఒక దినమున పోయినచో ఆ వాహనమును ఉపయోగించువారి అభిమతము ననుసరించి ఒకటిన్నర రేటు చార్జి మాత్రమే వసూలు చేయవలయును.
3. ప్రభుత్వము వారి వాహనములు, టోలు టాక్సు [illegible] నుండి మినహాయింపబడినవి.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
(ఆర్. అండ్ బి.) కృష్ణా, మచిలీపట్నం.


నేడే చూడండి!
(ఉదయం ఆటతో ప్రారంభం)
షార్ప్ ఇంటర్‌నేషనల్
అల్లరి బావ
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: యమ్. బాలకృష్ణ B.Com.,
దర్శకత్వం: పి. సాంబశివరావు
కెమెరా: వి.యస్.ఆర్. స్వామి సంగీతం: రాజన్-నాగేంద్ర మాటలు: జంధ్యాల పాటలు: వేటూరి కళ: యస్. కృష్ణారావు

డిసెంబర్
19
విడుదల!
ఉదయం ఆటతో
శ్రీ శ్రీనివాస పద్మావతి ప్రొడక్షన్స్
ఆడది గడప దాటితే!